# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 16, ఆగష్టు 2025 | 16 పేజీలు




# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. పాలన

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్‌లు జారీ
- ఇందిరా మహిళా శక్తి కింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో ఆగస్టు 15, ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్రం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత

వివరాలు 2 లో..



- ఏకో టూరిజం కేరాఫ్‌గా నిలిచింది భద్రాద్రి కొత్తగూడెం
- దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం
- మూడు విడతల్లో 455 కోట్ల 33 లక్షలు రుణమాఫీ..
- భద్రాద్రి రామాలయం అబివృద్ధి పనులకు రూ.34 కోట్లు మంజూరు
- గోదావరి నదిపై ప్రయాణాలు జరిగేలా వాటర్ వేస్ నిర్మాణానికి ప్రణాళికలు

# నా తెలంగాణ కోటి రత్నాల వీణ

**కొత్తగూడెం, ఆగస్టు 15 – ప్రభాతవార్త:**

బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వేలాది మంది అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని, మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేల కొరిగిన అమరులకు నివాళి అర్పిస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 79వ

16 లో..



# ఎట్టకేలకు స్పందించిన రైల్వే అధికారులు




వార్త ఎఫెక్ట్

2వ పేజీలో...

**చింతకాని, ప్రభాతవార్త ఆగస్టు 15**

దక్షిణ మధ్య రైల్వే అధికారులు మండలంలో ఉన్న నాగులవంచ రైల్వే స్టేషన్ ను ప్రయాణికులు లేరని నెపంతో రైల్వే స్టేషన్ ను మూసివేస్తున్నట్లు ఇటీవల కాలంలో 117 జీవోను జారీ చేయడం జరిగింది. దీంతో ఇట్టి విషయంపై వార్త జాతీయ దినపత్రికలో ఈ నెల 12వ తేదీన"" 85 ఏళ్ల నాగులవంచ చరిత్ర ముగిసినట్లే ""అనే వార్త కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే దీంతో స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు జారీ చేసిన 117 జీవో ను రద్దు చేస్తున్నామని యధావిధిగా

- 117 జీఓను రద్దు చేసినట్లు ప్రకటించిన వైనం
- యధావిధిగా నాగులవంచ రైల్వే స్టేషన్ కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు
- హర్షం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు

# సర్కార్ దవాఖానాలో ఐటీడీఏ పీఓ సతీమణి ప్రసవం



2వ పేజీలో...

**భద్రాచలం, ప్రభాతవార్త :**

నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి. స్వరం కూడా మారింది.

# ప్రజాసంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

(మొదటి పేజీ తరువాయి..)

శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు.

మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సీడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు.

రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని, మున్నేరు నది ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు.

ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాలల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు.

202526 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 345 కోట్ల 21 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశామని, వడ్డీ లేని రుణాల పథకం క్రింద జిల్లాలో 19 వేల 27 మహిళా సంఘాలకు 37 కోట్ల 88 లక్షల రూపాయలు విడుదల చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 215 క్లైయిమ్ లకు 2 కోట్ల 26 లక్షలు అందజేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 955 ప్రభుత్వ పాఠశాలల్లో 23 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 821 అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ప్రత్యేకంగా మహిళా సంఘాల ద్వారా మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇసుక రీచ్ ల నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని అన్నారు. ఇందిరా మహిళ డైయిరీ క్రింద 20 వేల స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలను మంజూరు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, మధిర నియోజకవర్గంలో 5 మండలాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని అన్నారు.

202526 సంవత్సరంలో నూతనంగా 7 గురు ఎస్సి విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద నిధులు మంజూరు చేశామని, 202526లో వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 18 లక్షల 38 వేల మొక్కలు నాటామని అన్నారు. సత్తుపల్లి పట్టణం లోని నీలాద్రి అర్బన్ పార్క్ లో సఫారీ వాహనాలు, పర్యావరణ అవగాహన లైబ్రరీ, బోటింగ్ ఏర్పాటు చేశామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 4 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని ఆవిష్కరించిందని, జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామని, ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు, చిన్న పిల్లల ప్లే ఏరియా అభివృద్ధి చేశామని,జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకున్నామని అన్నారు.

అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కేజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజిఎస్.డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వన సంరక్షణ సమితి సభ్యులకు 9 లక్షల 20 వేల విలువ గల ఒక ట్రాక్టర్, 10 లక్షలు విలువ గల ఒక అశోక్ లే ల్యాండ్ దోస్త్ వాహనం డిప్యూటీ సి.ఎం. అందజేశారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వైరా మండలం గండుగులపాడు గ్రామానికి చెందిన (19) మంది హమాలీ లబ్ధిదారులకు ఒక్కొక్కటి 47 వేల విలువ గల (19) మోటర్సైజ్డ్ హమాలీ రిక్షాలు మొత్తం 8.93 లక్షల విలువ గలవి వంద శాతం సబ్సిడీతో డిప్యూటీ సి.ఎం. అందజేశారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గ్రామీణాభి వృద్ధి సంస్థ, అటవీ, స్త్రీ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, నగరపాలక సంస్థ ద్వారా మెప్మా ఉత్పత్తులు, నీటి పారుదల, పశు సంవర్ధక శాఖలు, ఆర్టీసీ, హౌసింగ్, చేనేత జౌళి శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను డిప్యూటీ సీఎం పరిశీలించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ దవాఖానాలో ఐటీడీఏ పీఓ సతీమణి ప్రసవం

(మొదటి పేజీ తరువాయి..)

సామాన్యుల నుంచి, ఐఏఎస్‌ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే.... భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు. ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు.

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్



బి.రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురు వారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుం దేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరే ంషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయి నప్పటికీ... బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు.

ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్, మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలత హెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్ నిర్మల, సుజాత, ఖాజా, ఏడీఎంహెచ్‌వో డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

# ఎట్టకేలకు స్పందించి న రైల్వే అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

నాగులవంచ రైల్వే స్టేషన్ ను పునర్ధిస్తున్నామని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు రైల్వే అధికారులు యధా విధంగా నాగులవంచ రైల్వే స్టేషన్ ను కొనసాగిస్తున్నామని ప్రకటించడంతో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మూడు పల్టీలు కొట్టినా ముప్పు లేదు..

## .మృత్యువు నుండి తప్పుకున్న నవ దంపతులు

చంద్రుగొండ ప్రభాతవార్త

ఓ పెండ్లి కారు మూడు పల్టీలు కొట్టినా... ముప్పు లేకుండా మృత్యువు నుండి తప్పుకొని రక్తం చుక్క రాకుండా ప్రాణాలతో బయటపడిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకున్నది.....వివరాలు ఇలా ఉన్నాయి....సత్తుపల్లి కి చెందిన ఓ ప్రైవేట్ డాక్టర్, వరంగల్ కు చెందిన అమ్మాయితో గురువారం అమ్మాయి ఇంటి వద్ద వివాహము కోసం అబ్బాయి తరుపు బంధువులు బస్సుతో పాటు కొన్ని కార్ల లో వరంగల్ చేరుకొని పెళ్లి అనంతరం సత్తుపల్లికి తిరుగు ప్రయాణంలో శుక్రవారం ఉదయం ఏడు గంటల సమయంలో





పెళ్ళికొడుకు పెళ్ళికూతురుతో వస్తున్న కారు చంద్రుగొండ ఊరు బయట రైస్ మిల్ ప్రాంతంలో అదుపుతప్పి పది అడుగుల ఎత్తుల్, 100 మీటర్ల దూరంలో అచ్చం. సినిమా సన్ని వేశములాగాలిలో మూడు పల్టీల్ కొట్టి రోడ్డు ప్రక్కన పడిపోవడంతో ఆ కారు వెనకాలే వస్తున్న పెళ్లి బస్సు .మిగిలిన కార్లల్లో వస్తున్న బంధువులు పల్టీ కొట్టిన కారుని చూసి షాక్ కు గురయ్యారు వెంటనే కారు అద్దాలు పగలగొట్టి వారిని బయటికి తీయగా నవ దంపతులు తో పాటు మరో ఇద్దరికి కూడా చిన్న చిన్న గీతల తప్ప రక్తం చుక్క కనిపించకుండా ప్రాణాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు అనంతరం మరో కారులో ఆ నవ వధువులను సత్తుపల్లి కి పంపించి మిగిలిన పూజా కార్యక్రమంలో పాల్గొని పూర్తిచేసినట్లు సమాచారం

## వాడవాడల్లో త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ



కామేపల్లి, ఆగష్టు 15 ప్రభాతవార్త:

కామేపల్లి లో 79వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవా రం కన్నుల పండుగగా నిర్వహించారు.ఎ పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లకు,ఎస్ఎస్సి లో ప్రతిభ కనపర్చిన విద్యార్థు లకు బహుమతులను ప్రధానం చేశారు.తాసి ల్దార్ కార్యాలయంలో సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాల యంలో ఏ వో బి.తారా దేవి,పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.సాయికుమార్,గ్రంథాలయంలో లైబ్రేరి యన్ ఎస్.లలిత కుమారి,పీహెచ్సీలో డాక్టర్ శిరీష,పశు వైద్యశాలలో డాక్టర్ జి.నాగులు, కామేపల్లి హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ జాతీ య పతాకాలను ఆవిష్కరించారు.అదే విధంగా హైస్కూల్లో హెచ్ఎం శైల,కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్,సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, కామేపల్లి బస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,గోపాలపురం,ఆర్కే పురం, శ్రీరామ్ నగర్,హరిచంద్రపురం, కామేపల్లి పాఠశాలలో హెచ్ఎంలు లక్ష్మయ్య, ఎం.రత్న కిరణ్, ఇందిరా,ధారావత్ మల్సూర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు,రాజకీయ పక్షాల నాయకులు అంతోటి అచ్చయ్య,జల్లి రాములు, రాయల లక్ష్మయ్య, మంచాల వెంకన్న,గండమాల చం ద్రరావు,అజ్మీర కుమార్, కాంట్రాక్టర్ రామల్ల రామ్మూర్తి, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్,కొర్ర రాములు, భూక్య సీతారాములు, అజ్మీర శివ, పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫ జల్ తదితరులు పాల్గొన్నారు.ఆర్కే పురం పంచాయతీ కార్యాలయంలో స్థలదాత,ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు దీవెల వెంకయ్య పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు జరుపల రామారావు, భూక్య శ్రీను నాయక్,పోలారి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య,దీవెల నరసింహారావు సమరయో ధుడు దీవెల వెంకయ్యను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కామేపల్లి లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి నిరుపేదకు దుస్తులను పంపిణీ చేశారు.

## యువత దేశాభివృద్ధికి తోడ్పడాలి: ఎమ్మెల్యే జారె




అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలు శుక్రవారం ఘనంగాజరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారెఆదినారాయణ, గాంధీబొమ్మ సెంటర్లోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద,రింగ్‌రోడ్ సెంటర్లో, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ నాగరాజు,పోలీస్ స్టేషన్ వద్ద, మండల పరిషత్ కార్యాలయంలో, రెవెన్యూ కార్యాలయంవద్ద, ప్రభుత్వ వైద్యశాలలో, మండల విద్యా వనరుల కేంద్రంలో, ఐకెపికార్యాలయం వద్ద ఎపిఎం, ఐజిఎస్ కార్యాలయం వద్ద ఎపిఒ, తపాలా కార్యాలయం,ఇరిగేషన్, పంచాయతీ రాజ్, అటవీశాఖ, ఎక్సైజ్ కార్యాలయం వద్ద, మైనార్టీగురుకుల పాఠశాలలో, ఆర్‌టిఎ కార్యాలయం వద్ద, వ్యవసాయ కళాశాలలో కళాశాలడీన్, ప్రెస్‌క్లబ్, పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద జాతీయ జెండాలనుఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం గురించి, జాతీయ పతాక ఆవశ్యకతగురించి వక్తలు మాట్లాడారు. అదే విధంగా మండలంలోని పలు పంచాయతీల్లో,కూడలిలో, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాలల్లో విద్యార్థులతో పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.అశ్వారావుపేట క్లెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి అనంతరంస్థానిక హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలనునిర్వహించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హై స్కూల్ పోటీలు జరిపివిజేతలకు బహుమతులు అందజేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణమాట్లాడుతూ నేటి యువతరం నైతిక విలువలు, శ్రమ, సాంకేతికతతోదేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మన దేశ స్వాతంత్ర్య అనేకత్యాగాల ఫలితమన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న భారత నిర్మాణంకోసం ప్రతీ పౌరుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమాలలోఆయా సంఘాల బాధ్యులు, అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న జూనియర్ అసిస్టెంట్ మోహన్‌రావు

తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త

విధి నిర్వహణలో నిజాయితీతో పనిచేస్తూ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను సమర్ధవంతంగా అమలుచేయడంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆర్. మోహన్ రావుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ దురిశెట్టి నుండి అవార్డు అందుకున్నారు. మోహన్రావు మొదటి నుంచి విధి నిర్వహణలో



అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందడంలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా మోహన్రావును సాయి నరేష్, సహచరులు ఫకీర్ సాహెబ్, వెంకటేశ్వరరావు, జాడి నరసింహారావు అభినందించారు

## కారుకొండ మూలమలుపు వద్ద లారీ బోల్తా



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలం లోని కారుకొండ మలుపు వద్ద శుక్రవారం ఓ భారీ లారీ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకులపల్లి వైపు నుండి కొత్తగూడెం వస్తున్న ఓ భారీ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో అందులో ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలు అయినట్టు తెలుస్తుంది. ఇలా ఉండగా ఈ ప్రాంతంలో మూలమలుపు తీవ్రంగా ఉండడంతో పెద్ద వాహనాలు తిప్పేందుకు చాలా ఇబ్బందికరంగా ఉండే పరిస్థితి నెలకొంది. ఇక్కడ నిత్యం ఈ విధమైన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ఎస్ మూలను పూర్తిగా నివారించి స్ట్రైట్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి..



కొణిజర్ల ఆగస్టు 15 ప్రభాత వార్త :

తెలంగాణా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బంగారు బాటలు వేయడం కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఆ దిశగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి చేయడం అభినందనీయం అని స్థానిక కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకుడు ఊటుకూరు రంజిత్ అన్నారు. శుక్రవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసన సభ్యులు రాందాస్ నాయక్ నియోజకవర్గాల పరిధిలో ఆయా మండలాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి శ్రీ.షాదీ ముబారక్ చెక్కులు అందించినారు.అందులో భాగంగా కొణిజర్ల మండల పరిధిలో గల పెద్దగోపతి, ఆనంతరాం గ్రామాలకు చెందిన పెరిక అలివేలు, షేక్ సైదాబీ లకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అందించడం సంతోషంగా ఉందని ఊటుకూరు రంజిత్ తెలిపారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందిస్తూ,బడుగుల జీవితల్లో వెలుగులు నింపుతూ, ప్రజల హృదయాల్లో ఆశాదీపమౌతూ, ప్రజా పాలనను ముందుకు నడిపుస్తు న్నారని ప్రజలు కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నారని కొనియాడారు.

## పాలేరు జలాశయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :

నీటిపారుదల శాఖ అధికారులు అంతా అప్రమత్తంగా ఉండి సంబంధిత గ్రామాల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్, నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి, ఏఈ శేఖర్ లతో పాలేరు జలాశయాన్ని సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. జలాశయానికి ప్రస్తుతం వస్తున్న ఫ్లో ఎంత...? బయటికి వస్తున్న ఫ్లో ఎంత తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆ విధంగా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఎక్కడ ప్రాణనష్టం, పశునష్టం జరగకుండా చూడాలన్నారు.

## ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తికి గాయాలు...

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలం లోని సెంట్రల్ పార్కు వద్ద టూ వీలర్ పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మద్యం మత్తులో కిందపడి తీవ్రగాయాలను సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం జెండా వందనం చేసుకొని ఇల్లందు క్రాస్ రోడ్డు వైపుకు వెళుతున్న ఈ వ్యక్తి పార్కు వద్ద తనంతట తానే బండి మీద నుంచి కింద పడిపోయి కంటికి తీవ్ర గాయాలు అయినాయి. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం తరలించారు. .

# భద్రాచలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఎగుర వేశారు. భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ ఆవరణంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కొత్తగూడెం సెక్రటరి ఎం.రాజేందర్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పలు స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో మ్రీణాల్‌శ్రేష్ఠ, ఏఎస్పీ కార్యాలయంలో విక్రాంత్‌కుమార్‌సింగ్, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఇందిరా మార్కెట్ నందు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పోలీసు స్టేషన్‌లో సీఐ ఎం.నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎస్సైలు రామకృష్ణ, స్వప్న, సతీష్, శ్యాంప్రసాద్, తిరుపతిరావు పాల్గొన్నారు. ప్రత్యేక సబ్‌జైలు నందు జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సీఐ రహిమున్నీసాభేగం, ఆర్టీసీ బస్టాండ్ నందు డిపో మేనేజర్ తిరుపతి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు సూపరింటెండెంట్ రామకృష్ణ, ఫారెస్టు డివిజనల్ కార్యాలయం నందు ఎఫ్‌డీవో సుజాత, ఎఫ్ఆర్‌వో రంజిత, విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం నందు డీఈ జీవన్‌కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో నందు ఈవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో డీఈ ఇర్ఫాన్, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, రవాణా శాఖ కార్యాలయం నందు ఎంవీఐ సంఘం వెంకటపుల్లయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ వార్డు మెంబర్ రేపాక పూర్ణచంద్రరావు, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మరావు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ కమల రాజశేఖర్, టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో అధ్యక్ష,కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జీ.భూషన్‌రావు, ఆటో యూనియన్ జేఏసీ కార్యాలయం వద్ద ప్రెసిడెంట్ మర్మం శంకర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



బూర్గంపహాడ్,ఆగష్టు16,ప్రభాత వార్త: బూర్గంపహాడ్ మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్ ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి, సొసైటీ కార్యాలయం నందు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మేడా ప్రసాద్ , ఐసిడిఎస్ కార్యాలయం నందు సీడీపీవో రేవతి, సారపాక పశువైద్యశాల నందు పశువైద్యులు బాలకృష్ణ, బూర్గంపహాడ్ ప్రింటిమీడియా ప్రెస్ క్లబ్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రవీన్, మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏవో శంకర్, అన్ని గ్రామ పంచాయితీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నందు ఘనంగా జాతీయ జెండాను ఎగుర వేసి ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుల గొప్పతనాన్ని ప్రజలకు, విద్యార్థులకు వివరించారు. మిఠాయిలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని న్యూ సెంచరీ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆశిక్ లైక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల నందు జాతీయ సమైక్యత నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. ఈ ర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుంది. ఈ ర్యాలీలో స్థానిక న్యూ సెంచరీ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల, జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బూర్గంపహాడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసీల్దార్ కె ఆర్ కె జాతీయ జెండాను ఎగురవేశారు. సారపాక బ్రిలియంట్ పాఠశాలలో కరస్పాండెంట్ బిఎన్ఆర్ జెండా ఆవిష్కరించారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం లోని శాంతి విద్యా నికేతన్ స్కూల్లో కరస్పాండెంట్ గొడపర్తి రాంబాబు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీవో విజయలక్ష్మీ, సూపరిండెంట్ రవీందర్ బాబు, టైపిస్ట్ మాధవి, సొసైటీ కార్యాలయం సీఈఓ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భజన సతీష్ కుమార్, భజన ప్రసాద్, డిసిసి మైనార్టీ సెల్ కన్వీనర్ మహమ్మద్ ఖాన్, కాంగ్రెస్ పినపాక బి బ్లాక్ మహిళా అధ్యక్షులు బర్ల నాగమణి, మహిళా నాయకురాలు సుగుణ, బూర్గంపాడు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మందా నాగ రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్రావు, బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, ప్రింట్ మీడియా సభ్యులు బర్ల జోషి, గొడపర్తి రాంబాబు, బత్తుల కొండారెడ్డి, మల్లారెడ్డి ,వీరభద్రచారీ, రమేష్,శ్రీనివాసచారి, వెంకటరెడ్డి, గాంధీ, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఎగుర వేశారు. దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వివేక్‌రామ్, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ వద్ద సీఐ బీ.అశోక్, సీడీపీవో కార్యాలయం వద్ద సీడీపీవో జ్యోతి, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వద్ద డా.రుక్మాకర్‌రెడ్డి, పర్ణశాల పీహెచ్‌సీ వద్ద డా.రాజేష్, నర్సాపురం పీహెచ్‌సీ వద్ద డా.సుభాష్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామస్తులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం వద్ద దేవాలయ ఇంచార్జ అనిల్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని కృషి చేసిన మహనీయులను గుర్తు చేసుకున్నారు.






# ప్రశంసాపత్రాలు అందుకున్న డీటీ.ఆర్ఐ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ మరియు ఇంచార్జ తహసిల్దార్‌గా అదనపు బాధ్య తలు నిర్వర్తిస్తున్న ధనియాల వెంకటేశ్వర్లు, గిర్దావర్ (ఆర్ఐ) బుద్ద నరసింహారావులకు ప్రశంసాపత్రాలు వరించాయి. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుకు, నరసింహారావులకు సహచర ఉద్యోగులు, భద్రాచలం మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.


# మంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వరిస్తున్న, అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తన వృత్తి ద్వారా సమాజానికి రోడ్డు భద్రత – ప్రమాదాలు నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ, ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందిస్తూరోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాలు పురస్కరించుకొని హెల్మెట్స్ పంపిణి చేశారు.ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెండ్లి రోజు వంటి ప్రత్యేక సందర్భాలలో, అలాగే లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సందర్భాలలో కనీసం ఒక మొక్కను నాటి ప్రేమతో పెంచాలని పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహించినందుకు గాను ఉత్తమ ఉద్యోగిగా గుర్తిస్తూ ఈ ప్రశంసాపత్రం వరించింది.

# ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట

చర్ల, ప్రభాతవార్త :



సాయి బాబా టెంపుల్ ఎదవ సంఘం కమిటీ ఆధ్వ ర్యంలో శ్రీకృష్ణుని విగ్రహం ప్రతిష్ట శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎంపీడీవో ఈదయ్య, మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునులు, వీరబాబు చారి హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ యాదవులందరూ కలిసికట్టుగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యాదవ సంఘం కమిటీ సభ్యులు బంటు నరసింహారావు, మద్దిబోయిన సత్యనారాయణ, తెల్ల మేకల శ్రీను. యలం రమేష్, దగ్గుపెల్లి రమేష్, సాయిల్, సతీష్, జెట్టి నరసింహమూర్తి, సాయిల శ్రీను, హరీష్, లక్ష్మణ్,వెల్డింగ్ శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:







79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండుగ శుక్రవారం ఘనంగా జరిగింది. కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు.

స్థానిక ధన్బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించబడింది. స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డిచే పతాక ఆవిష్కరణ జరిగినది. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే దేశ భక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జెరోమియాస్, బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి, జిల్లా ప్రజాపరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి పాటిల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలంతో సాధించుకున్న మన దేశ స్వాతంత్ర్యమును కాపాడుకుంటూ దేశ పురోభివృద్ధికి, ఈ జిల్లా ప్రగతికి అందరూ భాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగులుగా ప్రజలకు మంచి సేవలు అందిస్తూ జిల్లా ప్రజాపరిషత్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, పలువురు శాఖాధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దేశ స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఎవరికి కేటాయించిన పనులను వారు యధ్నార్థగా నిర్వహిస్తే దేశం ప్రపంచంలోనే నెంబర్ 1 గా ఉంటుందని పాఠశాల హెచ్ఎం, ఎమ్ఈఒ ప్రభు దయాల్ తెలిపారు. విద్య మాత్రమే తలరాతను మార్చుతుందన్నారు. గత సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి సబ్జెక్టుల్లో ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు నగదు మరియు రాత పుస్తకాలను ప్రోత్సహాలుగా అందించారు. పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.

భారత 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా గ్రంథాలయావరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎగురవేశారు. అనంతరం జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథ పాఠకురాలు జి.మణిమృదుల ఆఫీసు సిబ్బంది విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఆర్‌కేటీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:




కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న ఎస్ఆర్‌కేటీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి జ్యోతి వెలిగించడానికి ముఖ్య అతిథిగా ఆర్మీ అధికారి హనీఫ్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఇద్యార్థుల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. పాఠశాల డైరెక్టర్ రామరాజు, హాతీరాం, పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా కి గర్వకారణం మహిళా బాక్సింగ్ కోచ్ మానస...

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక ప్రగతి మైదానం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విచ్చేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరావు రామవరం కు చెందిన ఎన్.ఎస్, ఎన్.ఐ.ఎస్ మహిళ బాక్సింగ్ కోచ్ మట్టపర్తి మానసకు ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ,డివైఎస్ఓ పరందామ రెడ్డి , తిరుమలరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ మట్టపర్తి రమేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ పాల్గొన్నారు.

# కోర్టులో మువ్వెనల జెండా రెపరెప

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్. సరిత కె.కిరణ్ కుమార్, కే. కవిత, కే సాయిశ్రీ, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బ్బాగ మాధవరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఉప్పు అరుణ్, చిన్నికృష్ణ, కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్ ,మహిళా రిప్రజెంటేటివ్ ఆడపాల పార్వతి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మీ ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు నాగలక్ష్మి, ఎన్ . లావణ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. కిరణ్ ,న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చెస్సు ,క్రికెట్, షటిల్ ,కుర్చీలాట ,త్రాడు లాగుడు న్యాయమూర్తులచే బహుమతి ప్రధానం , ఫోటో సెషన్ నిర్వహించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కొత్తగూడెం ఏరియాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జెండా ఎగురవేసిన ఏరియా జీఎం శాలెంరాజు**

**- ఉత్తమ ఉద్యోగులకు సన్మానం**

రుద్రంపూర్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:





79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములో ఎం. షాలేంరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగినది. ఈ కార్యక్రమములో జీఎం ప్రసంగించినారు. అనంతరము కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఏ. ఉప్పేందర్ బాబు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియా ప్రధాన వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ లో ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగినది. అనంతరం ఎస్ పిసి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ వివిధ పాటశాలల విద్యార్ధుల కవాతును జీఎం స్వీకరించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 8 మంది ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. పాటశాలల విద్యార్ధి విద్యార్ధులతో దేశ భక్తికి సంభధించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలాగే చిన్నారులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలను ధరించి ఆహ్వానితులను అలరించినారు. ఈ కార్యక్రమములో ఏరియా జీఎం ఎం. షాలేంరాజు, సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, ఎస్.ఓ. టు జి.ఎం. జివి కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) కే.హన సమలత, ఏ.జి.ఎం. (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం. శ్రీరమేష్, ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐడీవోసీలో జెండా వందనం

కొత్తగూడెం, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



స్థానిక ఐడీవోసీ కార్యాలయం కలెక్టరేట్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాలత, కలెక్టరేట్‌లోని అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడేయి

**- ప్రజాసేవల్లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానాలు..అభినందనలు..**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15(ప్రభాతవార్త):**

మన దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ పాలకుల పాలనకు వ్యతిరేకంగా దేశమంతటా నిరసన సెగలు అలుముకొని..ఎందరో మహానుభావులు పోరాటాలతో... సమరయోధుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్రను పురస్కరించుకొని..భారతీయులందరం జరుపుకునే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు.. పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి.. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి పుల్లారావు..స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చిత్రపటాలకు పూలు వేసి..మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి పుల్లారావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఉద్యోగ బాధ్యతల్లో ప్రజలకు సేవలందిస్తూ ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన రెవెన్యూశాఖ డిప్యూటీ తాహశీల్దార్ జగదీశ్వరి, జూనియర్ అసిస్టెంట్ శ్రీను లను తహశీల్దార్ సన్మానించారు. ఈజీఎస్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నంద్రు వెంకటేశ్వరరావు, ఊటుపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ మాలోత్ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ సానిక శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ పాండ్య శంకర్‌లు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనందుకు ఎంపీడీవో అభినందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీఓ షబ్బా, పంచాయతీరాజ్ ఏఈ తన్నీరు శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ గుల్ల సావిత్రి, గిర్దవర్ కొప్పుల మధుసూదన్ రావు, జూనియర్ అసిస్టెంట్లు స్టెల్లా నిమిశిత, నారం వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డీలర్లు నేరెళ్ల లాలయ్య, రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**చండ్రుగొండ ప్రభాతవార్త :**



మండలంలోని శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయంలో మరియు వివిధ పార్టీ దిమ్మల వద్ద ఆయా నాయకులు జాతీయ జెండాను ఎగరవేసినారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శివరామకృష్ణ జెండా ఎగరవేయగా తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సంధ్యారాణి ఎగరవేసినారు ఎంపీడీవో కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు జాతీయ జెండాను ఎగరవేసినారు అదేవిధంగా మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# 6వ బెటాలియన్ చాతకొండలో పంద్రాగస్టు వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:**

6వ బెటాలియన్ చాతకొండ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కమాండెంట్ డి .శివ ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కమాండెంట్ గారు మాట్లాడుతూ భారతదేశ బ్రిటిష్ రాచరిక, బానిసత్వ పరిపాలకు ఎదురొడ్డి నిలబడి , నిర్మూలించినా ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈరోజు మనం



జరుపుకుంటున్న భారతదేశ స్వాతంత్ర దినోత్సవం అని తెలియజేశారు, అలాగే విధులలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది, తదానంతరం అందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు డి.శ్రీనివాసరావు , హెచ్ అబ్దుల్ రషీద్ , ఆర్ఐలు, ఆర్ఎస్ఐ లు మరియు బెటాలి పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయడం జరిగింది.

# త్రివేణి పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:**





స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలంలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. విద్యార్థుల ఆనందోత్సాహాలతో సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని చాటుతూ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ మహ్మద్ పాషా హాజరై నేటి విద్యార్థులే రేపటి తరానికి దిక్సూచిలని పేర్కొన్నారు. త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమ పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఆళ్లపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త:**




79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఠాణాలో ఎస్సై సోమేశ్వర్ తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీను వైద్యశాలలో డాక్టర్ సంఘమిత్ర గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఎగరవేశారు. అనంతరం పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు వివిధ పార్టీల కార్యాలయాల్లో జెండాలను ఘనంగా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా జెండా పండుగ

**పాల్వంచ టౌన్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:**

భారతీయులందరికీ పండుగ రోజు అయిన ఆగస్టు 15 అంటే 79వ భారత స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బాపూజీ నగర్ లో మహాత్మా గాంధీ ఫౌండేషన్ వద్ద జెండా ఆవిష్కరణ, సాయిబాబా వారి గుడి పక్కన ఉన్న చిన్నశిశుమందిర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. వర్తక సంఘం బిల్డింగ్ యందు జెండా ఆవిష్కరణ, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ చే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, వర్తక సంఘం ప్రెసిడెంట్ పెండ్యాల కృష్ణ , చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరర్, దాసరి రాము, ఆర్యవైశ్య మహాసభ టౌన్ అధ్యక్షులు తాటి కొండ సురేష్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, జూపల్లి దుర్గాప్రసాద్, శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు తోటజ్యోతి, రమేష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆరంజ్ మెడికల్ శ్రీనివాస్, ఆడెపు నాగరాజు, దారా నరసింహారావు, ఉప్పల వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రదీప్, కట్కూరి సుధాకర్, చిరునోముల ప్రసాద్, చవ్వ సంతోష్,కేశవ్, గుబ్బ దుర్గ, దారా శంకర్, దారా మాధవి, దొంతు మోనిక, పాల్గొన్నారు.



# ప్రయాణ ప్రాంగణంలో నీటినిల్వ లేకుండా చర్యలు చేపట్టండి

**- బస్టాండ్ ఆవరణలు పారిశుధ్యాన్ని మెరుగుపర్చండి**

**- పాల్వంచ ప్రధాన రహదారిలో డ్రైన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ, ఆగస్టు 15 - ప్రభాతవార్త:**

పాల్వంచ ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వర్షం, వరద నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. పాల్వంచ పర్యటన సందర్భంగా పలువురు బస్టాండు దుస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్ఎం, ఆర్టీసీ డిపో మేనేజరుకు ఫోన్ చేసి బస్టాండు నిర్వహణ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి నీటినిల్వలను నివారించాలని, ఆవరణలో పారిశుద్యాన్ని మెరుగుపర్చి ప్రయాణీకులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారికి డ్రైన్ నిర్మాణం లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతుండటంతో నేషనల్ హైవే అధికారులను ఫోన్లో సంప్రదించి తక్షణమే రెండువైపులా డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని అందుకు కావాల్సిన నిధుల విడుదలకు చొరవతీసుకుంటానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా వి. పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్ తదితరులు వున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:**



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ టౌన్ కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ... తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో జరిగిన అభివృద్ధి ఈ రోజు దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి గా నిలబెట్టిందని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని గా ఇండియా ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జండా ఆవిష్కరణ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోనకల్ తాసిల్దార్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న ఉత్తమ అవార్డు

**- మండలంలో పలువురు ఉద్యోగులకు అవార్డులు**




**బోనకల్, ప్రభాతవార్త :**

మండలంలోని తాసిల్దార్ రమాదేవి తో పాటు మహాత్మా జ్యోతిబా పులే గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయికి ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు విద్యాభివృద్ధి కొరకు అంకిత భావంతో ఆమె చేస్తున్న కృషిని గుర్తించినందుకు గానూ గురుకుల పాఠశాల సహచర సిబ్బందితో పాటు మండల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అదే విదంగా మండల తహసీల్దార్ రమాదేవి, హెల్త్ సూపర్ వైజర్ దానయ్యలు ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారాలను పొందారు. వీరికి సహచర సిబ్బంది, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## ముదిగొండ గర్వకారణం

**- జాన్ పాషాకు ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డు**

**-విధి పట్ల నిబద్ధతకు స్వాతంత్ర దినోత్సవ వేదికపై గౌరవం**



**ముదిగొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు అవార్డులు ప్రదానం చేశారు. ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ముదిగొండ తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న షేక్ జాన్ పాషా "ఉత్తమ జూనియర్ అసిస్టెంట్" అవార్డును అందుకున్నారు. జాన్ పాషా తన విధి పట్ల చూపిన నిబద్ధత, కృషి ఈ గౌరవానికి కారణమైందని అధికారులు ప్రశంసించారు. జాన్ పాషా స్వగ్రామం ముదిగొండ మండలం వల్లభి గ్రామం కావడంతో గ్రామ, మండలం ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు.

## వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**- డివిజన్ కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**




**మధిర ఆగస్టు 15 ప్రభాతవార్త :**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మధిర నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు కళాశాలలు గ్రామపంచాయతీ కార్యాలయాలు రైల్వే పోలీస్ స్టేషన్లు, న్యాయస్థానాల ఆవరణలో జాతీయ పతాకం రెపరెపలాడింది. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మధిర తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సూపరింటెంట్ డా. అనిల్ కుమార్, మధిర పట్టణ సర్కిల్ పిఎస్ లో సీఐ దోమల రమేష్, రూరల్ సర్కిల్ కార్యాలయంలో సిఐ డి.మధు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, కార్మిక శాఖ కార్యాలయంలో అధికారి చందర్, టీజీఎం ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ వై ప్రభాకర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జిదీప్తి , మధిర రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై లక్ష్మీ భార్గవి, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సిఐ రామ్మూర్తి, మధిర విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్, ఆర్టీసీ డిపో ఆవరణలో డిఎం శంకర్రావు, రైల్వే జి ఆర్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో హెచ్ సి సి వేణుగోపాల్ రెడ్డి భరత్ విద్యా సంస్థల్లో అధినేత శీలం వెంకటరెడ్డి విద్యాలత, షేర్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ప్రముఖ వైద్యులు జంగా నవీన్ రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే రాజకీయ పార్టీలు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, తెదేపా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, 12వ వార్డులో కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక నాగరాణి, సుధాకర్ జాతీయ పతాకము ను ఆవిష్కరించారు. సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ ప్రత్యేకతను దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగనిరతిని ప్రస్తుతించారు.

## కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యానికి నిరుపేద రైతులు బలి...

**- రోడ్డు నిర్మాణంలో బుర్రలు వేయని దుస్థితి..**

**- అయిదు ఎకరాలు పైగా పత్తి పంట నీటమినిగిన పరిస్థితి...**

**- పూర్తిస్థాయిలో పత్తి చెను ఎండిపోయిన వైనం...**

**- 2.50 లక్షలపైగా నష్టపోయామని రైతులు లబోదిబో...**

**- ప్రభుత్వము అదుకోవాలంటూ విజ్ఞప్తులు...**





**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 15:**

ఆరుగాలం శ్రమించి వేసిన పత్తి చేను ఓ కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యానికి ,నిర్లక్ష్యానికి నిట్ట నిలువునా నిరుపేద కళ్లల్లో కన్నీళ్లు మిగిల్చింది సుమారు అయిదు ఎకరాలు పైగా పత్తి పంట నీట మునిగి పూర్తిస్థాయిలో ఎండిపోయిన దుస్థితి నెలకుంది రెక్కలాడితే గాని డొక్కాడనిదే నిరుపేదల రైతుల గుండెల్లో వేసిన పత్తి పంట ఎండిపోవడంతో గుండెల పగిలేలా కన్నీటి పర్వతమయ్యారు లక్షలు పెట్టుబడి పెట్టి చివరికి చేతికొచ్చేసరికి పూర్తిస్థాయిలో పంట ఎండిపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి రామాపురం గ్రామంలో నెలకుంది వివరాల్లోకి వెళ్తే మండలంలోని పాతర్లపాడు నుంచి బోనకల్లు మండలం గోవిందపురం (ఎల్), లక్ష్మిపురం గ్రామాలకు అదే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు వెళ్లేందుకు రహదారి నిర్మించిన సంగతి తెలిసిందే ... కానీ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రహదారిని నిర్మించటమే కాకుండా ఎక్కడా కూడా పంట పొలాల్లో ఉన్న నీళ్లు బయటకు పోయేందుకు బుర్రలు ఏర్పాటు చేయకుండా ఉండటం తో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వందలాది ఎకరాలలో ఉన్నటువంటి నీళ్లన్నీ బీభత్సమైన వరద చివరికి బిటీసీ ఎన్ఎస్పి కెనాల్ పక్కకి రావడంతో అక్కడ ఉన్న రామాపురం గ్రామానికి చెందిన నిరుపేద రైతులు దొడ్డ ఉపేందర్ ,బంధం నారాయణ,కొండ వెంకటనారాయణలు చెందినటువంటి సుమారు 5 ఎకరాల పైగా పత్తి చేను నీట మునిగిపోయిందనీ వారు తెలిపారు అంతేకాకుండా రోడ్డు నిర్మాణము చేపట్టేటప్పుడు కాంట్రాక్టర్లు మేము ఎన్నోసార్లు విన్నయించామని ఎగువ ప్రాంతం నుంచి అధిక వరద వస్తుందని ఆ వరదను పోవటానికి పార కిలోమీటర్కు ఒక బుర్ర చొప్పున రోడ్డుకి వేయాలని ఎన్నిసార్లు చెప్పినా సదర కాంట్రాక్టర్ పట్టించుకోలేదని తమకు ఇష్టం వచ్చినట్లుగా ఎక్కడ కూడా సుమారు ఒక కిలోమీటర్ వరకు నీళ్లు బయటకి పోవటానికి వీలు లేకుండా ఉండటంతో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో పత్తి పంట మొత్తం నీటి మునిగిపోవడంతో వేసినటువంటి పత్తి చేనుపూర్తిగా నీటి మునిగిపోయిందని రైతులు లబో దీబో అంటున్నారు అలా నీటి మునిగిపోవటమే కాకుండా మునిగిన పత్తి పూర్తిగా ఎండిపోవడంతో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు మిగిలాయి కేవలం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి రెండు నార లక్షల పైగా నష్టం వాటిల్లిందని నిరుపేద రైతుల జీవితాలతో కాంట్రాక్టర్లు చెలగాటమాడుతున్నారని రైతు సంఘాలు మండిపడుతున్నారు ఇప్పటికైనా నిరుపేద రైతులను జరిగిన నష్టాన్ని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లి నిర్మించిన రోడ్డుకి బుర్రలు వేయాలని జరిగిన నష్టానికి నష్టపరిహారం కట్టించాలని వారు డిమాండ్ చేస్తున్నారు




## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి విజయ్ బాస్కరరెడ్డి, ఎంఆర్సీలో ఎంఈవో దామాల పుల్లయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పొదిలి వెంకన్నలు, ఎన్ఎస్పి డి ఈ కార్యాలయం వద్ద తమ్మారావు వెంకటేశ్వర్ల.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో. బోనకల్ కోపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద చైర్మన్ చావ వెంకటేశ్వరరావు. కలకోట కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద ఆళ్ళకంటే చైర్మన్. కర్నాటి రామకోటేశ్వరరావు.ప్ర భుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు, పార్టీ కార్యాలయాల్లో రాజకీయ నాయకులు పతాకావిష్కరణ గావించారు. పలు గ్రామాల్లోని పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు దాతలు నగదును వితరణగా అందజేశారు.

## మధిర ఉత్తమ అధికారులు వీరే

**మధిర ఆగస్టు 15 ప్రభాతవార్త :**

జిల్లా స్థాయిలో వివిధ ప్రభుత్వ శాఖలలో సేవారంగాల్లో విశిష్ట సేవలను అందించిన అధికారులకు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ పురస్కారాలను మధిర నియోజకవర్గ కేంద్రానికి చెందిన అధికారులు అందుకున్నారు. మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, రెవెన్యూ ఆర్ ఐ ఇస్లావత్ భాను ప్రకాష్, మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ రేవతి, జూన్ అసిస్టెంట్ ప్రవీణ్, మధుర డివిజన్ సంక్షేమ వసతి గృహాల అధికారి ఏ ఎస్ సి డి ఓ కొత్త వెంకటేశ్వరరావు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. గడిచిన ఏడాదికాలంగా రెవిన్యూ శాఖ ద్వారా మున్సిపల్ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు నిర్వహించిన పాత్రకు ఈ పురస్కారాలు దక్కాయి. అలాగే నార్సన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ డైరెక్టర్ వంగూరి మోహన్ రావు చేతుల మీదుగా మధిర సబ్ డివిజన్ అదనపు ఇంజనీర్ అనురాధ ఉత్తమ అధికారినిగా ప్రశంస పత్రాన్ని పొందారు.ఈ సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎంపికైన తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ సిబ్బందిని,సంక్షేమ అధికారిని సహచర అధికారులు సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అభినందించారు.






# దేశ అభివృద్ధిలో సింగరేణి సంస్థ తన వంతు పాత్ర పోషిస్తుంది...

**-136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడ్డాం**

**- అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులు సాధించడమే లక్ష్యం**

**- బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తిలో కూడా సింగరేణి ప్రత్యేక మార్క్**

**- థర్మల్ విద్యుత్‌ను 3 వేలకు, సోలార్ విద్యుత్‌ను 5 వేల మెగావాట్లకు పెంచేందుకు చర్యలు**

**- ప్రకాశం స్టేడియంలో అంబరాన్నంటిన పంద్రాగస్టు వేడుకలు**

**- జాతీయ జెండాను ఎగురవేసిన సింగరేణి సీఎండీ బలరాం**



**కొత్తగూడెం, ఆగస్టు 15 – ప్రభాతవార్త:** కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ముఖ్య అతిధిగా విచ్చేశారు. అనంతరం సీఎండీ బలరాం జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయములో సింగరేణి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయములో డైరక్టర్ (పి పి) కె.వేంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ ని బ్బంది, కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా



ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం మాట్లాడుతూ... 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తుంది, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సరఫరా చేయటం జరుగుతుంది. అలాగే 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, మరో 245.5 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను కూడా అందించడం జరుగుతుంది. అయితే సింగరేణి సంస్థను మరింత పటిష్టపరచడం కోసం, దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం కోసం మన కంపెనీ తన వంతుగా బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని, థర్మల్ విద్యుత్ ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్ ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందించడం జరిగినది అని, ఇంతే కాకుండా నేటి ఆధునిక కాలంలో అత్యంత అవసరమై ఉన్న కీలక ఖనిజాల రంగంలోకి కూడా సింగరేణి సంస్థ ప్రవేశించాలని నిర్ణయించింది. త్వరలోనే పలు రకాల కీలక ఖనిజాల అన్వేషణలోనూ, ఉత్పత్తిలోనూ స్వయంగా కానీ, జాయింట్ వెంచర్ కంపెనీల ద్వారా గానీ ప్రవేశించనున్నదని తెలియజేస్తున్నాను. ఈ విధంగా సింగరేణి సంస్థ రాష్ట్ర దేశ అభివృద్ధికి పునరంకితమై పని చేస్తుందని ఈ శుభ సందర్భంగా ప్రకటిస్తున్నాను. అయితే ఇక్కడ కొన్ని విషయాలను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేడు బొగ్గు మార్కెట్ లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో దక్షిణ భారతదేశంలో కేవలం సింగరేణి సంస్థ ఒక్కటే బొగ్గును ఉత్పత్తి చేస్తుండేది. కానీ ఇప్పుడు అనేక ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కంపెనీలతో మనం పోటీపడే పరిస్థితి ఏర్పడింది. కోల్ ఇండియా వారు గత దశాబ్ద కాలంలో బొగ్గు ధరలను కేవలం 20 శాతం మాత్రమే పెంచగా, మన సింగరేణిలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వలన, ప్రతీ వేజ్ బోర్డుకు పెరుగుతున్న జీతాల వల్ల మనం బొగ్గు ధరలను క్రమంగా పెంచుతూ ఇప్పుడు 170 శాతం వరకు వచ్చాము. మన ఓపెన్ కాస్ట్ గనులు టన్ను బొగ్గుకు సగటున సుమారు 8 క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాల్సి రావడం, భూగర్భ గనుల్లో కూడా ఉత్పత్తి వ్యయం పెరగడంతో మనం బొగ్గు ధరలను పెంచుకోవాల్సి వచ్చింది. ఇటీవల కాలం వరకు మన బొగ్గుకు డిమాండ్ ఉంది. కానీ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగడం, ముఖ్యంగా సౌర, పవన విద్యుత్ పెద్ద ఎత్తున అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం మన బొగ్గుకు డిమాండ్ క్రమంగా తగ్గుతోంది. ఎందుకంటే మనకంటే తక్కువ ధరకి అంటే టన్నుకు దాదాపు రెండు వేల రూపాయలు తక్కువకు కోల్ ఇండియా సబ్సిడరీ కంపెనీలు బొగ్గును అమ్ముతున్నాయి. విదేశాల నుంచి కూడా చౌక ధరకే బొగ్గు లభిస్తుంది. ఈ పరిస్థితుల్లో మనతో ఎంతో అనుబంధం ఉన్న వినియోగదారులు కూడా మన బొగ్గు కొనడానికి ఆసక్తి చూపించటం లేదు. మన పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రంలోని మహానది కోల్ ఫీల్డ్స్ నుంచి గానీ, ఇతర కంపెనీల నుంచి కానీ వినియోగదారులు బొగ్గు కొంటున్నారు. గతంలో ఏడాదికి 110 లక్షల టన్నుల బొగ్గును మన నాన్ పవర్ సెక్టార్ వినియోగదారులు తీసుకునేవారన్నారు.

### - బొగ్గు ధరను తగ్గించుకుంటేనే తప్ప మనకు భవిష్యత్తు లేదు...

బొగ్గు ధరతో పాటు బొగ్గు నాణ్యత కూడా ఎంతో ప్రధానమైన అంశం. వినియోగదారులకు మనం ఇస్తామన్న గ్రేడు బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. గ్రేడ్ ఏమాత్రం తగ్గినా సరే కోట్లాది రూపాయల పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటికే వినియోగదారులు బొగ్గు ధర ఎక్కువగా ఉందని, తగ్గించాలని కోరుతున్నారు, దీనికి తోడు మనం హామీ ఇచ్చిన గ్రేడ్ బొగ్గు ఇవ్వనట్లయితే వారి విశ్వాసాన్ని మరింతగా కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి గనుల వద్ద, సీహెచ్ పీ ల వద్ద నాణ్యత పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సింగరేణి సంస్థను అనేక కష్ట సమయాల్లో బయటకు తీసుకొచ్చిన చరిత్ర మీకు ఉంది, పోరా పటిమ ఉంది. పని చేసే సత్తా ఉంది. ఈ సందర్భంగా మీరు కంపెనీ మనుగడ గురించి లోతుగా ఆలోచించి పని సంస్కృతిని మెరుగుపరచడానికి కృషి చేయాలి. ప్రతి ఒక్కరూ ఇవ్వబడిన షిఫ్టులో ఎనిమిది గంటలు సమయాన్ని సద్వినియోగం చేయాలి. ప్రతీ షిఫ్టులో భారీ యంత్రాలను ఎనిమిది గంటల సమయం వినియోగించేలా చూడాలి. సంస్థ ఉంటేనే మనం ఉంటాం, సంస్థ నిలబడాలంటే వినియోగదారులు మనతో ఉండాలి, వినియోగదారులు మనతో ఉండాలంటే బొగ్గు ధర తగ్గాలి, బొగ్గు ధర తగ్గించాలంటే మనం బాగా పనిచేయాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తారని ఆశిస్తున్నాను. సంస్థలో ఇప్పుడు 25,000 మంది వరకు యువ కార్మికులు ఉన్నారు. యువ కార్మికులు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదు. సీనియర్ కార్మికుల నుంచి పని మెలకువలు తెలుసుకుంటూ, వారితో కలిసిమెలిసి రక్షణతో పనిచేస్తూ లక్ష్యాలు సాధించాలని కోరారు. ఉత్తమ అధికారులను సన్మానించారు. అనంతరం కొత్తగూడెంలోని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో కొత్తగూడెం శాసన సభ్యులు కునంనేని సాంబశివరావు, డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి పి) కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి. లక్ష్మీపతిగౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్ పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు మరియు కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 15 – ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు. భిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాల కలయిక మన భారత దేశం అని, ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం మరియు ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని, భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని, మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్ శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**- ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :** భారత స్వంతంత్ర పోరాటంలో దేశ సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఆసువులు బాసిన మన జాతి పిత మహాత్మాగాంధీ, పండిత జవహర్ లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాదించుకున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం 79వ భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ త్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం జాతీయ పథకాన్ని ఈ సందర్భంగా అధికారులకు, ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు 78వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశ భక్తులందరికి అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగ ధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటివారు మనకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని, మహనీయుల ఆశయాలు త్యాగల స్ఫూర్తి తో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వేల సంవంత్సరాల చారిత్రిక సాంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి సామరస్య సహనమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మనదేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాతంలో ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగునీరు, త్రాగు నీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందులకు ఎంతో సంతోషిస్తున్నానని అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. అనంతరం ఐటిడిఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, సంస్కరణల గురించి వివరించారు. విధుల్లో నిబద్ధతత చూపిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

# సర్వజ్ఞలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

సర్వజ్ఞ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ హాజరై జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ ప్రాంగణం మారు మ్రోగింది.
ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ మాట్లాడుతూ.. బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతావని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అణిచివేయబడిరదని, నాటి భారత స్వాతంత్ర్య సమరయోదుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి అందరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం మన బాధ్యత: గుండాల ధాత్రి

## - ఎన్‌బిఐటి కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్యం హక్కు కంటే బాధ్యతను గుర్తు చేస్తుందని యస్.బి.ఐ.టి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్రం అని గుర్తు చేశారు. స్వాతంత్రం అనుభవించటం అంటే మరింత బాధ్యతగా మెలగాలని, ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు తమ పనులలో నిజాయితీ, నిబద్ధత కలిగియుండటం ద్వారా దేవాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య , ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె.రవీంద్రబాబు, హెచ్.ఒ.డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతాంజలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్చవ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

గీతాంజలి హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని పాఠశాల కరస్పాండెంట్ టి వి. అప్పారావు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ల టి. పద్మ, టి .అరుణ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూఇరాలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

న్యూఇరా పాఠశాలలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు స్వాతంత్ర్య భారత ఘన చరిత్రను చాటి చెప్పేలా అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ ఐ.వి. రమణారావు , డైరెక్టర్ డాక్టర్ పి.భూమేశ్వరరావు ప్రారంభిస్తూ జాతిపిత మహాత్మగాంధి, జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి మువ్వన్నెల జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగధనుల ఫలితంగా ఏర్పడిన భారత అవనిలో ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని , అమరవీరులు చూపిన త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్, కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్, కొనుగంటి గోవింద్, మందా మోహన్, వల్లూరి సంతోష్ కుమార్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్, దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు, ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి, బొల్లెపోగు అప్పారావు, రేపాక యాదగిరి, అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్, ఎబి న్యూస్ శ్రీను, జెట్టి రోజా తదితరులు పాల్గొన్నారు.




# హార్వెస్ట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 15, ప్రభాతవార్త:**






79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హార్వెస్ట్ పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి క్వెస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రవిమారుత్ ముఖ్యఅతిధిగా విచ్చేసి జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్రం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ పార్వతీరెడ్డి , ప్రముఖ గైనకాలజిస్ట్ కొల్లు ఆనందవాణి , వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వర రావు , ప్రైమరీ హెచ్.ఎమ్. మానస , అకడమిక్ ఇంచార్జెస్ ఉమామహేశ్వర రావు , నాగరాజు , జాకీర్ , శ్యామల, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

---

# త్రివేణిలో అంబరానంటిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 15, ప్రభాతవార్త:**




త్రివేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, సింగర్ అజయ్ ఏసుదాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ జనని జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయేసి అన్న రామాయణ సూత్రాన్ని ప్రస్తావిస్తూ ఏ మానవుడికైనా కన్నతల్లి ఉన్న ఊరు కంటే స్వర్గం మరొకటి లేదని విద్యార్థులు భావి భారత పౌరులుగా బాధ్యతలు గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు,పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 15 :**



79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఒరుగంటి వీరయ్య భవన్ నందు ఘనంగా నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం లో పాల్గొన్న మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధికి చేసే కృషికి ముందువరుసలో ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, బేతం రామకృష్ణ, కాకా రాములు, బచ్చు వెంకటరమణ, మాదినేని రాంబాబు, మట్టా వీరభద్రారెడ్డి, తూము వీరరాఘవులు, బరాసు సంపత్, కొండాబత్తుల ఉపేందర్, బొజ్జా కృష్ణ, యన్నా సంగీతరావు, కాళిదాసు, గుర్రం చెన్నయ్య, కందాల వెంకటరెడ్డి, భూతం వెంకన్న, వేముల విజయ్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చేయూత అందిస్తున్న జ్యోతి కిరణ్

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు15 :**



అశ్వాపురం మండల పరిధిలోని పేరెన్నిక గల నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న దూర ప్రాంత విద్యార్థుల రవాణా ఖర్చులు కోసం ప్రతీ నెల తన జీతం నుండి ఆరు వేల రూపాయలు వితరణ గా అందిస్తానని ఆ పాఠశాలలో శుక్రవారం జరిగిన79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పాఠశాల అటెండర్ జ్యోతి కిరణ్ ప్రకటించారు. ఆ పాఠశాల కు దూరప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా గ్రామస్థులు,గ్రామ పెద్దలు తలాకొంత అమోంట్ వేసుకొని రవాణా ఖర్చులు భరించేవారు.ఈ సంవత్సర్నర దాతలు ఎవరు ముందుకు రాకపోవడం తో ఆ పాఠశాల కు వచ్చే విద్యార్థులు ఆ పాఠశాల మానేసే పరిస్థితి వచ్చిందని తెలుసుకున్న అటెండర్ జ్యోతి కిరణ్ మానవత్వం తో స్పందించి విద్యార్థుల భవిష్యత్తు అలోచించి తన వంతు సహాయం గా నెలకు ఆరు వేల రూపాయలు విద్యార్థుల రవాణా ఖర్చు కు ఇస్తానని తెలపడం తో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన గ్రామస్థులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అటెండర్ జ్యోతి కిరణ్ ప్రకటన స్ఫూర్తిగా తీసుకొని అదే పాఠశాలలో బోధన చేసే హిందీ ఉపాధ్యాయులు రాంబాబు ఒక నెల కు విద్యార్థుల రవాణా ఖర్చు కు పదివేల రూపాయలు అందిస్తానని ముందుకు రావడం జరిగింది.మరొక ధాత నెల్లిపాక పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ అక్కిన అచ్యుతరామారావు విద్యార్థుల రవాణా ఖర్చుకోసం ఒక నెలకు పదివేల రూపాయలు అందించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్ కోసం మరికొందరు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణా ఖర్చుకోసం నేలనేల ఆరు వేల రూపాయలు అందిస్తానని తెలిపిన అటెండర్ జ్యోతి కిరణ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్కా శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు15 :**



మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్వాపురం పార్టీ కార్యాలయం వద్ద 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ జాతిపిత మహాత్మా గాంధీ,రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు.వారు మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ,హక్కులు ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం అని,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్,సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున్ రావు,ఈదర సత్యనారాయణ,నక్కబోయిన్ పాపారావు,చిలకా వెంకట్రామయ్య,మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు చల్లా రాజేష్, బిసి సెల్ అధ్యక్షుడు భగవతపు సతీష్,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,రాసాల రమేష్ మామిల్ల రాము,శివ్వారపు డాక్టర్ బాబు,కడారి వేణు,మంగళగిరి రామకృష్ణ,మందా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 15:**



మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన వేడుకలకు ప్రభుత్వాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గోపాలకృష్ణ,ఇ బయ్యారం పోలీసు స్టేషన్ లో సిఐ వెంకటేశ్వరరావు,అటవీశాఖ కార్యలయంలో ఎఫ్ఆర్వో తేజస్వీని, ప్రభుత్వ వైద్యాశాలలో వైద్యురాలు దుర్గా భవాని,శృతి, మండల వనరుల కార్యలయంలో ఎంఈఓ నాగయ్య, వెలుగు కార్యాలయంలో ఏపిఎం విజయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు గొడిశాల రామనాథం, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, ఈ బయ్యారం ఎక్స్ రోడ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ వారికి ఘన నివాళులు అర్పించారు. మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాలని, యువత దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,దేశభక్తి గీతాలు అలరించాయి. వేడుకల్లో పోలీసు సిబ్బంది త్రివర్ణ పతాకానికి గార్డు ఆఫ్ ఆనర్ అందించగా,స్థానిక ప్రజలు "జై హింద్" నినాదాలతో ఉత్సాహాన్ని నింపారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 15:**



స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో భాగంగా ఇ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల రోగులకు పండ్లు అందజేశారు.వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో వర్తక సంఘం సభ్యులు సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లుగా తెలియజేశారు. కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## వాడవాడలా మువ్వెన్నల జెండా రెపరెపలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 15 :**







అశ్వాపురం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన,వాడ వాడలా మువ్వెన్నల జాతీయ జెండా రెపరెపలాడింది.మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల రెవిన్యూ ఆఫీస్ వద్ద అశ్వాపురం తహశీల్దార్ మణిధర్,జెండా ఎగురవేసి మండల ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు, అశ్వాపురం ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ అశ్వాపురం గ్రామ పంచాయితీ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.మండల,పోలీస్ స్టేషన్ వద్ద సీఐ జి అశోక్ రెడ్డి,జాతీయ జెండాను ఎగురవేశారు,మండల ఫారెస్టు రేంజ్ కార్యాలయం వద్ద డి ఆర్ ఓ ధనలక్ష్మి ఆర్ అండ్ బి కార్యాలయం వ ద్దడిఈ సతీశ్ ఆయా గ్రామ పంచాయతీల వద్ద పంచాయితీ కారదర్శులు,ప్రభుత్వ పాఠశాలల్లో యస్ బి ఐ బ్రాంచి వద్ద బ్రాంచి మేనేజర్,నెల్లిపాక ప్రాథమిక సహకార సంఘ కార్యాలయం వద్ద చైర్మెన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు వద్ద పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎఐఎస్ ఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,ఆటో యూనియన్ల ప్రధాన సెంటర్లలో యూనియన్ అధ్యక్షులు,అశ్వాపురం వర్తకసంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు దోసపాటి పిచ్చేశ్వర రావు, బీసీ సంక్షేమ హాస్టల్ నందు వార్డెన్ జి.వెంకటేశ్వర్లు, మొండి కుంట గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఇంకా పలు గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు,చర్చిల వద్ద ఫాస్టర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో గ్రామాలలో గ్రామ పెద్దలు,సీనియర్ సిటిజన్స్,మండల కేంద్రాలలో జరిగిన వేడుకల్లో సంబంధిత డిపార్ట్మెంట్ సిబ్బంది,పార్టీ కార్యాలయాల వద్ద జరిగిన వేడుకల్లో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు , తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో పాత్రికేయులు,దిశ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 15 :**

అశ్వాపురం మండలం మొండికుంట విద్యుత్ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న చేకూరి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రశంసా అవార్డు లభించింది. మండల పరిధిలోని ప్రజలకు విద్యుత్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు ఆయన ఈ అవార్డు కలెక్టర్ జితేష్ వి. పాటిల్,రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. రాత్రి అయినా పగలు అయినా విద్యుత్ వినియోగదారుడి నుండి ఫోన్ వస్తే ఎంతటి క్లిష్టమైన సమస్య అయినా పరిష్కారం చూపే శ్రీనివాసు కు అవార్డు రావటంతో మండలం లో పలువురు అభినందనలు తెలిపారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

ఇల్లందు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



పట్టణంలో 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య, కోర్టు ఆవరణలో జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల్లో తహసీల్దార్ కోట రవికుమార్, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, యంపిడిఓ దన్ సింగ్, డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్, ఏటిడిఓ రాధమ్మ జండా ఎగరవేశారు. జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ, జగదాంబ సెంటర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ టిపిసిసి సభ్యుడు ఎస్. కె. జానీ, కొత్త కాలనీ ఆర్ అండ్ ఆర్ కాలనిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, శివశక్తి దండు సారయ్యలు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.



## ఈ నెల 22న సింగరేణి కార్మికుల ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయండి : జేఏసీ

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ఈరోజు ఎల్లన్న స్మారక భవనం సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు కావస్తున్న జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. జీవో నెంబర్ 22 కు గత ప్రభుత్వం గేజీట్ చేయకుండా వదిలేసిందన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసే విధంగా జీవో నెంబర్ 282 తెచ్చి పని గంటల పెంపు కోసం సర్క్యులర్ విడుదల చేయడం కార్మికుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల మీద ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థమైత ఉందన్నారు. సింగరేణి అధికారులు ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యంలో సింగరేణి మాత్రం కాంట్రాక్ట్ కార్మికులు ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కి తరలిరావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వర్లు, యాకుబ్ శావాలి, ప్రణయ్,పాయం వెంకన్న, కుసుమ మధు లక్ష్మణ్ గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త :



ఇల్లందు ఏరియాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఇల్లందు ఏరియాలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా జియం కార్యాలయంలో జి.యం.వి.కృష్ణయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్థానిక సి.ఇ.ఆర్. క్లబ్ లో ఏర్పాటుచేసిన వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సెక్యూరిటి సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, గాంధీజీ కళలు కన్న స్వరాజ్యాన్ని నెరవేర్చాలని తెలంగాణా లోని సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో ఘననీయంగా అభివృద్ధి పదంలో నడుస్తున్నదని అన్నారు. అనంతరం గనులలో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు సన్మానం మరియు సింగరేణి పాఠశాల మెరిట్ స్టూడెంట్ కు సత్కారం చేయడం జరిగింది. తరువాత ఏర్పాటు చేసిన వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు వి.రమ, ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం (యఫ్ ఎ) మధు బాబు, డీజీఎం (ఇ యం) ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, డీజిఎం (ఇ యం.) సి.హెచ్.పి. క్రిస్తోఫర్, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్యసంఘం నుంచి మహేబుబ్, సంక్షేమ అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం..

**- రూ.1లక్షను అందజేసిన ఎమ్మెల్యే కోరం**

ఇల్లందు టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ఇల్లందుకు చెందిన పేద ఆర్యవైశ్య మహిళ ఎల్లంకి రమాదేవికు తీవ్ర ఆరోగ్య సమస్య తలెత్తడంతో ఆమె చికిత్స కోసం స్థానిక ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ లు ముందుకొచ్చి చందాలు సేకరించారు. పట్టణంలోని కళాసీబస్తీలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండప పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఆమె కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్యవైశ్య మహిళకు ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ముందుండి విరాళాలు సేకరించి ఆర్థిక సాయం చేయడం సంతోషకరమన్నారు. ఎవరికైనా కష్టాలు వచ్చినప్పుడు మనం అందరం కలసి సహాయం చేయాలన్నారు. అలాంటి సహాయాలు, సేవలకు ఆర్య వైశ్యులు ముందు ఉంటారన్నారు. ఆర్యవైశ్యులు చూపిన ఐక్యత ప్రశంసనీయమైనదని కొనియాడారు. అంతకుముందు ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యువజన అధ్యక్షుడు అను, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, గౌరిశెట్టి పురుషోత్తం, కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు, చంద్రుపట్ల రోశయ్య, జొన్నల ఉపేంద్రనాద్ గుప్తా, గౌరిశెట్టి కృష్ణ, గౌరిశెట్టి నగేష్, బోనగిరి రమేష్, అర్వపల్లి గణేష్, డోకుపర్తి అంజయ్య, కొత్తగుండ్ల లక్ష్మణ్ రావు, లగడపాటి సత్యనారాయణ, తల్లాడ నాగేశ్వరరావు, సైఫా రాజశేఖర్, నూకల పుల్లారావు, మామిడాల భాస్కర్, డీబి. నాగేశ్వరరావు, దివ్వెల నాగేశ్వరరావు, కర్నాటి వెంకటేశ్వర్లు, చారుగుండ్ల రాజేశ్వరరావు, పుల్లకండ సుబ్బారావు, గ్రంథసిరి నరేందర్, పెద్ది కమలాకర్, కొత్తగుండ్ల కుమార్, తాటిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువత వీరంగం...

**- నడిరోడ్డుపై కొట్టుకున్న యువకులు**

**- ఏమిటి... రోడ్లపై ఫైట్ సీన్‌లు...**

**- పంద్రాగస్టు నాడు అతిగా మద్యం సేవించి గొడవ**

**- పాల్వంచ, సుజాతనగర్‌లో వరుస సంఘటనలు**

**- బెంబేలెత్తుతున్న జిల్లా ప్రజలు**

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 15 - ప్రభాతవార్త:

"సినిమాల ప్రభావమో... లేదా కావాలని చేస్తున్నారో... పాత కక్షల నేపధ్యమో ఏమో తెలియదు" కానీ... గత రెండు రోజులుగా యువకులు రోడ్డుపై కొట్టుకునే సంఘటనలు విన్న జిల్లా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మద్యం మత్తులో చిందులేస్తూ.. అసలు పోలీసుల సమక్షంలోనే కొట్టుకుంటున్నారు... గురువారం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఒక యువకుడిపై ఆరుగురు దాడికి పాల్పడిన చితకబాదిన సంఘటన మరువక ముందే శుక్రవారం సుజాతనగర్ మండల కేంద్రంలో నడిరోడ్డుపై పంద్రాగస్టు సందర్భంగా అతిగా మద్యం సేవించి అసలు నడిచే ఓపిక కూడా లేని స్థితిలో యువకులంతా కొట్టుకుంటూ వీరంగం సృష్టించారు.

**- నడిరోడ్డుపై కొట్టుకున్న యువకులు...**



నడిరోడ్డుపై కొట్టుకోవడం ఒక ఫ్యాషన్‌గా భావించారో ఏమో తెలియదు కానీ యువకులు వీరంగం సృష్టిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సాక్షిగా శుక్రవారం రాత్రి సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై వాహనాలు ప్రయాణిస్తున్నా కానీ మద్యం మత్తులో కొట్టుకుంటున్న సంఘటన అందరినీ ఆశ్చర్యానికి, భయానికి గురి చేసింది. అసలు ఏమైంది వీళ్లకు... ఎవరు ఆపేవారే లేరా... అందరూ అతిగా మద్యం సేవించి ఉన్నారు... ఎవరు ఆపడానికి వెళ్తే తమపై కూడా దాడి చేసి కొడతారేమోనని అందరూ భయపడి సాహసించలేకపోయారు. అయితే చేతిలో రాళ్లు, కర్రలు ఏది దొరికితే దానితో కొట్టుకుంటూ వీరంగం సృష్టించడంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ సంఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సుజాతనగర్ పోలీసులు అక్కడికి చేరుకొని గొడవ పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.

**- పంద్రాగస్టు నాడు అతిగా మద్యం సేవించి గొడవ**

స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా అసలు వీరికి మద్యంఎక్కడ దొరికిందంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. వైన్ షాపులు మూసివేస్తే ఏంటి.. బెల్టు షాపులు బాగానే ఉన్నాయి కదా... బెల్టు షాపుల పుణ్యమా అంటూ యువకులంతా అతిగా మద్యం సేవించి ఇలా గొడవ పడ్డారని ప్రజలు వాపోతున్నారు. బెల్టు షాపుల్లో అన్ని బ్రాండ్‌ల మద్యం దొరుకుతుండటంతో వైన్ షాపుల కంటే బెల్టు షాపులకే పరుగులు తీస్తున్నారని, అర్ధరాత్రి, తెల్లవారు జామున ఇలా ఏ సమయంలోనైనా బెల్టు షాపుల నిర్వాహకులు మద్యం విక్రయాలు చేస్తుండటంతోనే ఇలా రెచ్చిపోయి తాగిన మత్తులో విచక్షణా జ్ఞానాన్ని కూడా కోల్పోయి ఇలాంటి దాడులు, గొడవలకు పాల్పడుతున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు నియంత్రణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయంటూ అధికారుల తీరును ఆరోపిస్తున్నారు.

**- పాల్వంచ, సుజాతనగర్‌లో వరుస సంఘటనలు**

అసలు ఈ యువతకు ఏమైంది... ఓ వైపు మద్యం, మరో వైపు గొడవలు... అంటూ సినిమా ప్రారంభానికి ముందు వచ్చే ముకేష్ యాడ్‌ను నిజం చేస్తున్నారు స్థానిక యువకులు. పాత కక్షల నేపద్యంలో పాల్వంచలో నరేష్ అనే యువకుడిపై ఆరుగురు దాడికి పాల్పడి గురువారం చితకబాదిన ఘటనలో సదరు వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన జరిగి 24 గంటలు గడవక ముందే సుజాతనగర్‌లో యువకులంతా ఫుల్‌గా మద్యం సేవించి కొట్టుకున్నారు. వరుస సంఘటనల గురించి తెలిసిన వారంతా అసలు ఏం జరుగుతోంది... పోలీసులు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే ఎందుకు యాక్షన్ తీసుకోవడంలేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తుమ్మల చేతుల మీదుగా విద్యార్థికి నగదు బహుమతి



*దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:*

10వ తరగతిలో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబర్చిన మండల విద్యార్థికికొత్తగూడెంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మలనాగేశ్వరరావు చేతుల మీదుగా నగదు బహుమతి అందుకోవడం జరిగింది. మండలంలోనిగండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి సంతోష్ 564మార్కులతో తెలుగు మీడియంలో మండల ప్రథమ స్థానం సాధించడమే కాక జిల్లాస్థాయిలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించడం జరిగింది. దీంతోశుక్రవారం కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవవేడుకలలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగాకలెక్టర్, ఎస్పీ, డీఈఓల సమక్షంలో ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల నగదుబహుమతిని అందుకున్నాడు. అలాగే పాఠశాలకు చెందిన పాయం జోగేంద్ర శ్రీరామ్మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి అండర్ 14 ఖోఖో పోటీల్లో నేషనల్అవార్డు సాధించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా సర్టిఫికెట్అందుకోవడం జరిగింది. వీరు ఇరువురిని మంత్రి తుమ్మల, అశ్వారావుపేటశాసనసభ్యులు జారె ఆదినారాయణ, హెచ్ఎం ఎస్కె మస్తాన్ అలీ, ఎంఈఓ లక్ష్మి ౖ,ౖచెర్మన్ అరుణ, గ్రామ పెద్దలు ఎర్ర వసంతరావు, శేషుబాబు, కాసానిప్రసాద్, జూపల్లి ఉపేంద్ర బాబు, మాజీ ఎంపీపీ సోయంప్రసాద్, మాజీసర్పంచ్ రాజేష్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## వాసవి దేవాలయంలో చీర సారె కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:*

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ శుక్రవారంపురష్కరించుకొని అమ్మవారికి చీర సారె కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ల ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆలయప్రాంగణంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఆర్యవైశ్య కులదేవత అయినవాసవి అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరిపిఅమ్మవారికి చీర, సారెను సమర్పించారు. అమ్మవారికి కుకుంమ పూజలు, అలంకరణలు,అభిషేకాలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ముత్తా సుమాకర్, సత్యవరపుబాలగంగాధర్, జల్లిపల్లి లోక్నాథ్ గుప్త, మాజీ ఎంపిపి జల్లిపల్లిశ్రీరామమూర్తి, సత్యనారాయణ, మోహన్రావు, దేవరాజ్, రాంబాబు తదితరులుపాల్గొన్నారు.

## బాలికల మైనార్టీ కళాశాలను తనిఖీ చేసిన కమీషనర్

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:*



స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల ముస్లిం మైనార్టీ బాలికల కళాశాలను కమీషనర్ నాగరాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో కళాశాలలోవిద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించి తరగతి గదులకు గాలి,వెలుతురు మంచిగా అందేలా చూడాలని ప్రిన్సిపల్ సంగీతకు సూచించారు.కళాశాలను పరిశుభ్రంగా ఉంచి ఆహార పదార్థాలు నిల్వలేకుండా చూడాలన్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందిపాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

*దమ్మపేట రూరల్ ఆగస్టు ప్రభాతవార్త :*



79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు, పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సేవాదళ్ మండల అధ్యక్షులు గట్ల సర్వేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు సీకే నాగార్జున, తోట మల్లేశ్వరరావు, గట్ల శ్రీనివాసరావు, హాజరయ్యారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, చెస్, పరుగు పందెం, సంస్కృతిక, క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని ,విద్యార్థులకు అతిథులు బహుమతులను అందించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితమని వారి ఆశయాలను నేటి తరం యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఆట లలోను, విద్యలోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని విద్యార్థిని, విద్యార్థులను,ఆశీర్వదించారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడా రంగాల్లో నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్ వెంకటరత్నం,సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో మేడిది రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





*దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:*

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దమ్మపేట మండల వ్యాప్తంగా శుక్రవారంఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో, సొసైటీ కార్యాల యంలో, మండలపరిషత్ కార్యాలయంలో, రెవెన్యూ కార్యాలయంలో, మండల విద్యా వనరులకేంద్రంలో, జిసిసి కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పలురాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద, పలు సం ఘాల వద్ద, పంచాయతీ కార్యాలయాలవద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనుజరిపి ఆయా సంఘాల బాధ్యులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్వాతంత్ర్యసంగ్రామంలో అశువులు బాసిన సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకొని ఘన నివాళుల ులర్పించారు. విద్యార్థులకపోటీలను నిర్వహించి బహుమతులుఅందజేశారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో:

మండల కేంద్రం దమ్మపేటలో గాంధీ, పొట్టి శ్రీరాములు, సుభాష్ చంద్రబోస్విగ్రహాల వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వాసవి క్లబ్ గ్రేటర్,ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాగాంధీజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వాసవిక్లబ్ అధ్యక్షులు మండవెల్లి సురేష్, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్దమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రంలు జాతీయ పతాకాలనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా దమ్మపేట మాజీ సర్పంచ్ అత్తులూరివెంకటరామారావు, మాజీ ఉప సర్పంచ్ కక్కిరాల రమేష్, దమ్మపేట మాజీ వైస్ఎంపిపి దార మల్లికార్జునరావులు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశంబ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొందిన రోజు కాబట్టి స్వాతంత్ర్యదినోత్సవం ముఖ్యమైనది అని ఈ రోజు మన స్వాతంత్ర్య సమరయోధుల ధ్యైర్యం,త్యాగాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. స్వేచ్ఛ, ఐక్యత, బాధ్యత విలువలనునిలబెట్టుకోవాలని నేటి పౌరులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మూలనపడ్డ మినరల్ వాటర్ ప్లాంట్

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల పరిధిలోని బండారిగుంపు గ్రామంలో రూ.6.50లక్షల రూపాయలఐటిడిఎ నిధుల ద్వారా ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ మూలనపడిరది.వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఆరు నెలలు పూర్తికాకుండానే మూలాన పడటం పట్లస్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఐటిడిఎ అధికారుల పర్యవేక్షణకరువవటంతో గిరిజనులకు ఆరోగ్యవంతమైన మంచినీటి సరఫరా చేయాలన్న ప్రభుత్వలక్ష్యానికి కాంట్రాక్టర్ తూట్లు పొడుస్తూ నాసిరకం పనులు చేపట్టడంతోప్లాంటు లోపలి మిషనరీ భాగాలు కుప్పకూలి దర్శనం ఇస్తున్నాయనిఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గిరిజన ప్రజలకు మంచినీటిఅవసరాలు తీర్చాలని వారు కోరుతున్నారు.




## ఏసీపీ మోహన్ కు ప్రతిభా పురస్కారం

*దమ్మపేట రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :*



స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో దమ్మ పేట మండలం పట్వారి గూడెం గ్రామానికి చెందిన ఏసీపి మోహన్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగంలో సెంట్రల్ జోన్ ట్రాఫిక్ విభాగంలో ఏసీపిగా విధులు నిర్వహిస్తున్న ఆయన కు పుష్కార లభించడం పట్ల పట్వారి గూడెం గ్రామస్తులు, రాజకీయ నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. విధుల్లో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేసినందుకు ఈ గౌరవం లభించినట్లు అధికార వర్గాలుతెలిపాయి. మోహన్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం రిపబ్లిక్ డే రోజు అవార్డు ప్రకటించడం జరిగిందని స్వతంత్ర దినోత్సవం నాడు అవార్డు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నాను అన్నారు. ఈ విజయం నా వ్యక్తిగతం కాదని కుటుంబం, సహచరులు, గురువులు, నేను పుట్టి పెరిగిన పట్వారిగూడెం గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరు ప్రోత్సాహానికి నిదర్శమని ప్రజల కోసం సేవ చేయడం అదృష్టంగా భావించినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజు ఖి ఇండియన్ పోలీస్ మెడల్ ఫర్ వెరిటోరియస్ సర్వీసెస్ ఖి అవార్డు తన భవిష్యత్తు, బాధ్యతలు మరింత పెంచిందని అన్నారు. అవార్డు అందుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## సొసైటీ ఛైర్మన్ కు సన్మానం

*దమ్మపేట రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త*



:సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగింపు నేపథ్యంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం అనంతరం దమ్మపేట సొసైటీ ఛైర్మన్ ఎల్లిన రాఘవరావును మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, డిసిసిబి మేనేజర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర గొర్ల రాధయ్య శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



*దమ్మపేట రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త*

:జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ జాతీయ జెండాను ఎగరవేశారు. అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం స్వీట్లు పంచి విద్యార్థినీ ,విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి.



**. కొణిజర్ల ఆగస్టు 15 ప్రభాత వార్త :**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక కొణిజర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉపేంద్రయ్య ఆదేశించారు. శుక్రవారం తనికెళ్ళ గ్రామంలో పెద్దగోపతి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత ప్రభుత్వ వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపిడిఓ ఉపేంద్రయ్య సందర్శించి, జరపీడుతుల వివరాలు వారికి అందుకున్న వైద్య సేవలతో పాటు, గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య సేవలు తదితర వివరాలను వైద్యులు రాధాకృష్ణను, గ్రామ పాలనా సిబ్బందిని అడిగి తెలుసుకొని, పలు సూచన సలహాలు అందించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు గ్రామాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. వైద్యులు రాధాకృష్ణ ప్రస్తుత వర్షాకాలం ప్రభావంతో దోమలు విజృంభించి, డెంగ్యూ మలేరియా టైఫాయిడ్, గున్య తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎవరికైనా జరం లక్షణాలు కనబడినట్లయితే వెంటనే సంబంధిత ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులను సంప్రదించి, వైద్య సహాయం పొంది, వారి సూచనలు సలహాలు మేరకు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరినారు. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో జ్వరాలు, తదితర వ్యాధులకు మందులు, రక్త పరీక్ష కిట్లు, ఇతర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో జ్వరాల పట్ల అదే తగ్గుతుందిలే అని, సొంత వైద్యం చేసుకొని అలసత్వం ప్రదర్శించవద్దని కోరి, సాధ్యమైనంతవరకు దోమలు కుట్టకుండా, పరిశుభ్రమైన నీరు, ఆహారాన్ని తీసుకుంటూ, పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఇట్టివైద్య శిబిరంలో 40 మందికి పరీక్షి ంచి వైద్య చికిత్స అందించి, అనుమానం ఉన్న మరి కొందరికి రక్తనమూనాలు సేకరించి టెస్టులకు పంపడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ అధికారి, సిబ్బంది, పాల్గొన్నారు.

## వీర జవాన్ కుటుంబ సభ్యులను



## పరామర్శించిన ఎంపి ,ఎమ్మెల్యే

**కారేపల్లి: ఆగస్టు 15 ప్రభాతవార్త**

ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్లు శుక్రవారం, ఇటీవల మృతి చెందిన సూర్య తండాకు చెందిన వీర జవాన్ బానోత్ అనిల్ కుటుంబ సభ్యులు తల్లి సాలు, భార్య రేణుక, సోదరుడు ప్రసాద్, తదితరులను పరామర్శించారు. వీర జవాన్ మృతి దేశానికే తీరనిలోటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున జవాన్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్నారు. కుటుంబానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమానికి చెందిన మలిదశ నాయకుడు జడల వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతిచెందగా పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా నాయకురాలు మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గి నేని శ్రీనివాసరావు, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సురేందర్ మనియార్, రామ్మూర్తి నాయక్, కడియాల సుధాకర్ ,గుగులోత్ శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ హీరలాల్ ధారావత్ భీముడు, దారావత్ వినోద్ నాయక్ డేగల ఉపేందర్ మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ అడప పుల్లారావు మేదరి వీర ప్రతాప్ (టోనీ), మేదరి రాజా, మాజీ సర్పంచ్ భద్రూ నాయక్, గడ్డం

## మేకల తండా బాలికల ఆశ్రమ పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**



సింగరేణి మండలం మేకల తండా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. బాలికలు తమ భవిష్యత్తును నిర్ధారించే క్రమంలో పదవ తరగతి విద్య చాలా కీలకమైంది అన్నారు. ఉన్నత చదువులు చదివేందుకు సమాజంలో స్థానం పొందేందుకు ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడతారు వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్న క్రమంలో పోటీ తత్వం అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు.. విద్యార్థులు ప్రధానంగా పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటూనే తమ విద్యను కొనసాగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం బాలికలు తమ చదువు కొనసాగించేలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు. బాలికలు ప్రధానంగా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగొణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ బి కనకదుర్గ భాస్కరరావు హ చ్చియా బాదావత్ వీరన్న ప్రమీల బాలు శ్రీరామ్ డి మోహన్ ఎల్ మోహన్ సక్రం భవాని మానస నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు గ్రామపంచాయతీలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఆటో యూనియన్లు లలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుకారేపల్లి స్వాతంత్ర దినోత్సవం 79 వ దినోత్సవ సందర్భంగా సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం తాసిల్దార్ అనుముల రమేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెండా ఆవిష్కరణ అనంతరం తాసిల్దార్ సంపత్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర కోసం ఎంతోమంది త్యాగమూర్తులు తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. అనంతరం కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు కారేపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బి తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బైరు గోపి మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ జయరాజు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ్ కుమారి జిల్లా పరిషత్ హై స్కూల్ లో శ్యామ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సురేష్ వెలుగు కార్యాలయంలో ఏపిఎం పి వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యాలయంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొణిజర్ల ఆగస్టు15 ప్రభాత వార్త:**



మండల పరిధిలో గ్రామ గ్రామాన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కార్యాలయాలు, విద్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. కొణిజర్ల తహసల్దార్ కార్యాలయంలో అరుణ, ఆయా శాఖల అధికారులు సిబ్బందితో కలిసి మువ్వన్నెల జాతీయ జెండా ఎగరవేసి, జన గణ మన గీతం ఆలపించి వందనం సమర్పించారు ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి ఉపేంద్రయ్య, సిబ్బందితో కలిసి మహనీయుల ఫోటోలకు ఘన నివాళులర్పించి జాతీయ జెండా ఎగరవేసినారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి సూరజ్ జాతీయ జాతీయ జండా ఎగరవేశారు. ఇట్టి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, పలు పార్టీల నాయకులు, మువ్వన్నెల జెండా రెపరెపలాడేలా ఘనంగా నిర్వహించారు.




## రైళ్ల పునరుద్ధరణకు రైల్వే అధికారులతో చర్చిస్తా

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**



కారేపల్లి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో భద్రాచలం రోడ్డు వరకు నడిచే రైళ్ల పునరుద్ధరణకు రైల్వే అధికారులతో మాట్లాడి రైళ్లను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి ఎంపి రఘురాంరెడ్డి శుక్రవారం కారేపల్లిలో పర్యటించారు. కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లలో కొన్ని రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఎంపీ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ రైల్వే లైన్ లో నడిచే ప్రతి రైలు కూడా అన్ని స్టేషన్లలో ఆగేవని, కానీ ప్రస్తుతం నడిచే రైళ్ళు కారేపల్లి తప్ప మిగతా స్టేషన్లలో ఆగడం లేదని తద్వారా ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపి కి వివరించారు. ఈ సమస్యలన్నింటిని రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లి రైళ్ల పునరుద్ధరణ మరియు ఈ రైళ్లన్నిటికి డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు మధ్యలో గల అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఎంపి హామీ ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే కారేపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కు ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**



తాను పనిచేసే ప్రాంతాల్లో విధుల నిర్వహణ లో అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులను నిరాటంకంగా కొనసాగిస్తూ జిల్లా అధికారుల ప్రశంసలు అందుకుంటున్న ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది.. సింగరేణి మండల ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ కు ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు మండల వైద్యాధికారి భూక్య సురేష్ ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఖమ్మం పట్టణంలోని పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా వారు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను వీరు ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ పరిషత్ కార్యాలయం సిబ్బంది, పీహెచ్సీ అధికారులు, సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త :**

మండల రైతులు ఇబ్బందులు పడకుండా జిల్లా అధికారులకు తెలిపి రైతు అందుబాటులో యూరియా సరఫరా చేస్తున్నామని త్వరలో గాంధీ నగర్ లో ప్రత్యేక సెల్ పాయింట్ ఏర్పాటు చేసి ఇబ్బందులు తీర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లిలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, పాలకవర్గం పాలాభిషేకం నిర్వహించారు. రైతుబంధు, వరి బోనస్ అందిస్తూ రైతుకు కొంత అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి చిరకాలం సీఎం గా ఉండాలని ఆకాంక్షి స్తూ నినాదాలు చేశారు. దుగ్గినేని మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిరదన్నారు. రైతుకు ఇబ్బంది కల్గగుండా అనేక పథకాలు తీసుకవస్తుందన్నారు. కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్లో ప్రత్యేక సెల్ పాయింట్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సొసైటీ పాలకవర్గం పదవీ కాలంను మరో 6 నెలలు పొడిగించి సీఎం రేవంత్‌రెడ్డి రైతు సేవకు అవకాశం కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్‌మనియార్, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, తాజుద్దీన్, తొగరు శ్రీను, నూనావత్ సాయికిరణ్, ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా పంద్రాగస్టు దినోత్సవ వేడుకలు...

**- పలు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే...**

*సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త :*



సత్తుపల్లిలో 79 వ స్వాతంత్ర దినోత్సవవేడుకలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ నాయకుల విగ్రహాల వద్ద శుక్రవారం మువ్వన్నెల జెండా ఎగరవేశారు. మున్సిపల్ కార్యాలయంలో 100 అడుగుల మువ్వన్నెల జెండాను, మాత్మ గాంధీ విగ్రహం వద్ద, పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పలు చోట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, కల్లూరు ఏసీపీ కార్యాలయంలో ఏసిపి ఏ రఘు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్



డివిజన్ కార్యాలయంలో డి ఈ వెంకటేశ్వరరావు, ఆర్టిఏ కార్యాలయంలో బ్రేక్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు, విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో డి ఈ రాములు, ఎఫ్ డి సి కార్యాలయంలో డిఎం గణేష్, పోలీస్ స్టేషన్లో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఇరిగేషన్ కార్యాలయంలో ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ స్నేహలత, ఏరియా హాస్పిటల్ లో సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి కార్యాలయంలో ఈ ఈ తానేశ్వరరావు తోపాటు పలు కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జెండాను ఎగరవేసి ఘనంగా పంద్రాగస్టు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, కాంగ్రెస్ నాయకులు గాదే చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు కమలపాషా తదితరులు పాల్గొన్నారు. సింగరేణిలో... సత్తుపల్లి లోని పంద్రాగస్టు వేడుకల సింగరేణి జేవియర్ ఓసి, కిష్టారం ఓసి, జే వి ఆర్ సి హెచ్ పి లో ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎం వి నరసింహారావు, డీజిఎం సోమశేఖర్, ఫిట్ సెక్రెటరీ రామారావు లు పలుప్రాంతాల్లో మువ్వన్నెల జెండాలను ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు..

*సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు సత్తుపల్లి క్యాంపు కార్యాలయం నందు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి అభిమానులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగాసత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సండ్ర వెంకట వీరయ్య జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్స్ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డ



శంకర్రావు ఎస్ హరికృష్ణ రెడ్డి షేక్ చాంద్ బాషా, వల్లభనేని పవన్ , రామిశెట్టి కృష్ణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న జూనియర్ అసిస్టెంట్ మోహన్‌రావు

*తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో నిజాయితీతో పనిచేస్తూ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను సమర్ధవంతంగా అమలుచేయడంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వరిస్తున్న ఆర్. మోహన్‌రావుకు స్వాతంత్ర్య



దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ దురిశెట్టి నుండి అవార్డు అందుకున్నారు. మోహన్‌రావు మొదటి నుంచి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందడంలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా మోహన్‌రావును సాయి నరేష్, సహచరులు ఫకీర్ సాహెబ్, వెంకటేశ్వరరావు, జాడి నరసింహారావు తదితరులు అభినందించారు.

# శాంతినగర్ లో నిరుపేదలకే దక్కిన ఇందిరమ్మ ఇళ్ళు

**- ఏఎంసీ చైర్మన్**

**- ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్టాపన.**

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..**

**- గత ప్రభుత్వం శాంతినగర్ లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు.**

**- శాంతినగర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల్లో పట్టరాని ఆనందం.**

*కల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు పథకం నిరుపేదలైన పేద ప్రజలకు సొంత ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకునే భాగ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందిస్తూ, పేదల ఇంటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వంగా ప్రజల్లో వెలుగుతోంది. అందులో భాగంగా కల్లూరు మండలం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ వీధి నందు సంగిపు వెంకటరమణ వెంకటేశ్వర్లు (లేటు), ఇంటి దర్వాజా ప్రతిష్టా కార్యక్రమానికి శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. దర్వాజా ప్రతిష్ట కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభత్వం కేవలం పేదల ప్రభుత్వం అని



సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు చూపుతో పేదలకు ఇల్లు అందించారు, అందులో భాగంగా ఈరోజు శాంతినగర్ లో ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఇలాంటి పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని వారు అన్నారు. గత ప్రభుత్వం, ప్రభుత్వ నాయకులు ఎవరూ కూడా మమ్మల్ని పట్టించుకోలేదని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా జీవితాలని మార్చేసింది అంటూ, ఎన్నో పథకాలతో మాలాంటి పేదలను ఆదుకుంటుందని సంగిపు వెంకటరమణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, పెద్ద బోయిన శ్రీను, ఏనుగు సత్యంబాబు, తురాబ్ అలీ, బైర్ల కాంతారావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వర్లు, దామాల సురేష్, కిషోర్ దత్, దినకర్, కోట శ్రీను, కాకాటి రాము, సుబ్బారావు, కుంచాల వీరయ్య, స్థానిక మహిళలు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# సత్తుపల్లి వార్త

# ఉత్తమ గ్రంథపాలకులుగా ఎంపికైన మల్లికార్జునరావు..

**- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న లైబ్రేరియన్**

*సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త:*




సత్తుపల్లిలో ఎంపీ బండి పార్ధసారథి రెడ్డి గ్రంథాలయంలో గ్రంథ పాలకులుగా విధులు నిర్వహిస్తున్న నక్క మల్లికార్జునరావు జిల్లా ఉత్తమ గ్రంథ పాలకులుగా ఎంపిక అయ్యారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం పేరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ గ్రంథ పాలకులుగా ఎంపికైన నక్క మల్లికార్జున రావుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తమ అవార్డును శుక్రవారం అందజేశారు. పక్కన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు ఉన్నారు.

# ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఎమ్మెల్యే పిఏ...

**- కలెక్టర్‌తో అవార్డు అందుకున్న పీఏ కిషోర్...**

*సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తూ, ప్రస్తుత సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ వ్యక్తిగత సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి కిషోర్ ను ఉత్తమ ఉద్యోగిగా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. పంచాయతీరాజ్ శాఖలో విధి నిర్వహణలో అంకితభావంతోపనులు చేస్తూ ప్రస్తుతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కిషోర్ చేస్తున్న విధులు పట్ల ఉన్నతాధికారులు గుర్తించి ఆయనను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. 79వ పంద్రాగస్టు దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రమైన ఖమ్మం లో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైన చేతులమీదగా ఉత్తమ ఉద్యోగి అవార్డును నాగిరెడ్డి కిషోర్ శుక్రవారం అందుకున్నారు. అభినందించిన ఎమ్మెల్యే... జర్నలిస్టులు... జిల్లాఉత్తమఉద్యోగిగా ఎంపికై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, చేతుల మీదగా ఆగస్టు 15 వేడుకల్లో శుక్రవారం అవార్డు అందుకున్న నాగిరెడ్డి కిషోర్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయనందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు అభినందించారు. అలాగే టి యు డబ్ల్యూ జే ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా, టీయూడబ్ల్యూజే సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి చక్రపు త్రిమూర్తులు , పలువురు జర్నలిస్టులు నాగిరెడ్డి కిషోర్ కు అభినందనలు తెలిపారు.

# తల్లాడలో ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు

*తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి గృహంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సండ్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూరల్ అధికారులకు అవార్డుల పంట.. నలుగురు అధికారులకు ప్రశంస పత్రాలు...

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అధికారులకు అవార్డుల పంట పండింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖలకు చెందిన అధికారులకు ప్రభుత్వం ఉత్తమ అవార్డులు ప్రకటించింది. ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలోని నలుగురు అధికారులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఖమ్మం రూరల్ మండలం తహసిల్దార్ పీ. రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సివిల్ సప్లయ్ డీటీ విజయబాబు, ఖమ్మం రూరల్ ఎస్ఐ విశ్వతేజలు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఏడాదిన్నర క్రితం ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన



రాంప్రసాద్ వరుసగా రెండు సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులు స్వీకరించడం విశేషం. తమ శాఖ అధికారిలకు ఉత్తమ అవార్డు రావడం పట్ల ఆయా శాఖల ఉద్యోగులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ అధికారిగా అవార్డు రావడం పట్ల మున్సిపల్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ ఉద్యోగులు కమిషనర్ కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నలుగురు మండలాధికారులకు ఉత్తమ అవార్డులు రావడం పట్ల మండల నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



### ఖమ్మం రూరల్ ఎస్సై విశ్వతేజకు ప్రశంసా పత్రం.

ఖమ్మం రూరల్ ఎస్సై ఏ విశ్వతేజకు ప్రశంసా పత్రం లభించింది. విధుల పట్ల ప్రతిభ కనబరుస్తూ.. అంకితభావం తో సేవలందించినందుకు గాను స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ రాజు ఎస్సై విశ్వతేజను అభినందించారు. అదే విధంగా కానిస్టేబుల్ దశరద్ కూడా ప్రశంస పత్రం అందకున్నారు.




## అనారోగ్య బాధితులకు దండి పరామర్శ



ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద తండా కు చెందిన ఎక్స్ ఫారెస్ట్ ఆఫీసర్ మూడ్ రామ్మూర్తి భార్య రాజి ఇటీవల అనారోగ్యానికి గురైంది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అక్కడి సిపిఐ శ్రేణులతో కలిసి వారి ఇంటి వద్దకు వెళ్లి బాధితురాలని పరామర్శించారు. ఆమె యొక్క ఆరోగ్య పరిస్థితిని భర్త రామ్మూర్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి సిపిఐ సీనియర్ నాయకుడు చందా నాయక్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దేవ, గడ్డ, బాలాజీ ,భద్యా, సైదులు, లగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నిధులు కరువు.....

### మండల పరిధిలోని గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం.!..

తిరుమలాయపాలెం, (ప్రభాత వార్త)

షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతూనే.. ఉన్నది. గత ఏడాది జనవరిలో పంచాయతీల పాలక వర్గాల గడువు పూర్తి కాగా అప్పటి నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. పాలకవర్గాలు ఉంటే మాత్రమే వచ్చే ఆర్థిక సంఘం నిధులు ఎప్పుడో నిలిచిపోయాయి.పంచాయతీలకు నిధులు రాక ప్రజలు, కార్యదర్శులు ఇబ్బందులు







పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం, నిధులు విడుదల చేయకపోవడం వల్ల తిరు మలాయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని, ప్రజలు కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. పంచాయతీలకు నిధులు లేకపోవడంతో, కార్యదర్శులు అభివృద్ధి పనులకు సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తోందని,సొంత డబ్బు ఖర్చు పెట్టిన ఇప్పటివరకు నిదులు విడుదల కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నామని తెలుపుతున్నారు.అలాగే పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు సెగ్రిగేషన్ షెడ్ పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రస్తుతం వానాకాలం సీజన్లో వ్యాధులు ఎక్కువగా ప్రబలే పరిస్థితి ఉందని, దీనికి పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమని, వాటికి నిధుల అవసరం కూడా ఎక్కువగానే ఉన్నపటికీ నిధులు లేక పారిశుద్ధ్య పనులు కూడా సరిగా జరగడం లేదని గ్రామలలోని పరిస్థితి చూస్తే తెలుస్తోంది ఇవన్నీ గ్రామాల్లో ప్రజల అవస్థలకు, కార్యదర్శుల ఇబ్బందులకు కారణమవుతున్నాయని,

పంచాయతీలకు స్వయం ఆదాయ వనరులు కూడా తక్కువగా ఉండటం వల్ల, నిధుల కొరత మరింత పెరుగుతోందని తెలుస్తోంది. ఇంటి పన్నులు, ఇతర పన్నుల ద్వారా వసూలు చేసిన ఆదాయాన్ని కూడా పంచాయతీలకు ఇవ్వకపోవడంతో గ్రామాలలో నిర్వహించే శానిటేషన్ పనులు చేయకపోవటం తొ గ్రామాలలో ప్రజలకు డెంగీ, మలేరియా వచ్చే అవకాశం ఉంది. ఒక్కో కార్యదర్శి సుమారు 20నెల ల కాలంలో రూ. 4 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు సొంతంగా ఖర్చు చేశారని, అందులో చిల్లిగవ్వ కూడా ఇప్పటివరకు విడుదల కాలేదని, అయినప్పటికీ వారిపై పని ఒత్తిడితో పాటు ఆర్థిక ఒత్తిడి కూడా తీవ్రమవుతోందని తెలుపుతున్నారు. కేవలం మల్టిపుల్ వర్కర్ల వేతనాలు గ్రామ పంచాయతీ అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. మిగతా నిర్వహణ ఖర్చులు మాత్రం మంజూరు కావడం లేదని, కొత్తగా ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలు కొలువుదీరితేనే ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయని, పాలకవర్గాలు ఉన్న సమయంలో నిధులు రావడం ఆలస్యమైనా సర్పంచులు ముందుగా సొంత డబ్బు ఖర్చు చేసి తర్వాత తీసుకునేవారు. ఇప్పుడా ఆ పరిస్థితి లేదు. ఇంకా ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే విషయంలో ఎవరికి స్పష్టత లేదు... కేంద్ర, రాష్ట్రాల తీరు సేమ్ టూ సేమ్..పంచాయతీలకు సాధారణంగా మూడు రకాలుగా నిధులు వస్తాయి. పన్ను రూపంలో వసూలైన మొత్తాన్ని జనరల్ ఫండ్ ద్వారా ఖర్చు చేసుకోవడం, ఆర్థిక సంఘం ద్వారా కేంద్రం నిధులు మంజూరు చేయడం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిధులు రావడం

జరుగుతుంది. ఈ నిధులతోనే పంచాయతీల్లో పనులు జరుగుతాయి. సర్పంచుల పదవీకాలం పూర్తయినప్పటి నుంచి 20నెలలు గా నిధులు పెండింగ్ లో పడిపోయాయి. ప్రతి సంవత్సరం ఇచ్చే నిధులను ఐదు శాతం పెరగాల్సి ఉండగా ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు పెండింగ్ నిధులే రాని పరిస్థితులు ఉన్నాయి. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయడం, సామాగ్రి కొనుగోలు చేయడం, ట్రాక్టర్ డీజిల్ ,బ్లీచింగ్, వీధి దీపాలు కొనుగోలు మంచినీటి నిర్వహణలో భాగంగా పైప్ లైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మతులు, కొత్త మోటార్లు తేవడం వీటికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాల ఖర్చు మొత్తం కలిసి తడిసి మోపెడవుతుంది... గ్రామ పంచాయతీ కార్యదర్శులపై పనిభారం.!హరితహారం, ఉపాధి హామీ, పల్లె ప్రగతి, పన్నుల వసూలు, జనన మరణాల నమోదు, కల్యాణ లక్ష్మి ్మ, ఇందిరమ్మ ఇండ్లు, ఇ విధులు, ఇలా అనేక పనులతో పంచాయతీ కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పెద్ద గ్రామ పంచాయతీల్లో తాగునీరు, ఇంటి పన్నుల వసూలు డబ్బులతో అత్యవసర పనులు చేసుకుంటుండగా, తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పరిస్థితి అధ్వానంగా మారింది. గతంలో చెత్త సేకరణకు కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ఆటోలకు పంచాయతీ నుంచి కిస్తులు చెల్లించడంతో ఖాతాలు ఖాళీ అయ్యాయి. కొన్ని పంచాయితీలో డీజిల్ కు డబ్బులు లేక ట్రాక్టర్ల తాళాలు కూడా ఎంపీడీవో కు ఇచ్చామని కార్యదర్శులు తెలుపుతున్నారు.గ్రామాల్లో కాల్వలు శుభ్రం చేయడం, తాగునీటి పైప్ లైన్ లీకేజీలు సరిచేయడం, ట్రాక్టర్లలో డీజిల్ పోయించడం తదితర అత్యవసర పనుల కోసం కార్యదర్శులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పంచాయతీలకు 15 వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్సి నిధులు రాకపోవడంతో నిర్వహణ భారంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు లేదని, ఉద్యోగులకు వేతనాలు సైతం నేరుగా వారి అకౌంట్లలోకే వెళ్తున్నాయని, తాము ఏమీ చేయలేమని జిల్లా పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పై విస్తృతంగా ప్రచారం చేయాలి



నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త

:కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని బిజేపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ ఆధ్వర్యంలో రైతు, కూలీలతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. వారికి అందుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా రైతులకు, కూలీలకు అందుతున్న పథకాల గురించి ఆయన వివరించి చెప్పారు. అనంతరం కూలీలను, రైతులను ఆయన ఘనంగా సన్మానించారు. అంతకు ముందు రైతు, కూలీల సమక్షంలో పంట పొలాల మధ్య జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పదోవ పట్టిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై ప్రజలకు వివరించాలని ఆయన పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన చెప్పారు. బిజేపి పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, సంతోష్ రెడ్డి, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు. బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, రామకృష్ణ, తంగేళ్ల సతీష్, పురాణం దివాకర్, నాగసాయి, వెంకటేశ్వర్లు, కంటు లక్షి ్మనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా తెలంగాణ కోటి రత్నాల వీణ



**- ఏకో టూరిజం కేరాఫ్‌గా నిలిచింది భద్రాద్రి కొత్తగూడెం**

**- దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం**

**- మూడు విడతల్లో 455 కోట్ల 33 లక్షలు రుణమాఫీ..**

**- భద్రాద్రి రామాలయం అబివృద్ధి పనులకు రూ.34 కోట్లు మంజూరు**

**- గోదావరి నదిపై ప్రయాణాలు జరిగేలా వాటర్ వేస్ నిర్మాణానికి ప్రణాళికలు**

**- భద్రాద్రికొత్తగూడెంలో ఘనంగా పంద్రాస్టు వేడుకలు**

**- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

కొత్తగూడెం, ఆగస్టు 15 - ప్రభాతవార్త:

బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వేలాది మంది అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని, మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేల కొరిగిన అమరులకు నివాళి అర్పిస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 79వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పోరేషన్ పరిదిలోని ప్రగతిమైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గౌరవ వందనం చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ...నా తెలంగాణ కోటి రత్నాల వీణ అలాగే నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ రాముడు సీతమ్మ తల్లితో కలిసి త్రేతాయుగంలో నడయాడిన పుణ్య భూమి సిరులు తల్లి సింగరేణి పుట్టినిల్లు జాతికి వెలుగులు అందించే పాల్వంచ కే టీ పీ ఎస్ దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో కీలకమైన హెవీ వాటర్ ప్లాంట దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఐ.టీ.సీ పేపర్ కర్మాగారం, గోదారమ్మ కిన్నెరసాని పరవళ్ళతో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అత్యధిక అటవీ విస్తీర్ణంతో దేశ మూల వాసులైన ఆదివాసులు ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా మాంచెస్టర్ ఆఫ్ తెలంగాణగా ఏకో టూరిజం కేరాఫ్ గా నిలిచింది భద్రాద్రి కొత్తగూడెం. 1969 తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊది రణం చేసిన వీర భూమి.కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో భద్రాద్రి కొత్తగూడెం అబివృద్ధి ఇలా... ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ను గత ఆగస్ట్ 15 న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. పెండింగ్ పనులు కోసం సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.గోదావరి కృష్ణ నదుల అనుసంధానం గా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవం చేశాం

దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాద్రి రామాలయం అబివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి 34 కోట్లు మంజూరు చేశారుగోదావరి వరదలకు అడ్డుకట్ట గా కరకట్ట విస్తరణ పనులు సాగుతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి పై రెండో బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశాం పాండురంగాపురం నుంచి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ మంజూరు కాగా భక్తులు సౌకర్యార్థం సారపాక వరకు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాంకొత్తగూడెం నుంచి కిరండోల్ రైల్వే కనెక్టివిటీ తో భద్రాచలం రామాలయం దర్శనముకు వచ్చే భక్తులకు సౌకర్యంతో పాటు ఎకో టూరిజం కు రైల్వే కనెక్టివిటీ కీలకం.ఆదివాసుల చరిత్ర సంస్కృతి నాగరికత సమాజానికి తెలిసేలా ట్రైబల్ మ్యూజియం భద్రాచలం లో ఏర్పాటుకొత్తగూడెం లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఫీజుబిలిటీ రిపోర్ట్ ఆధారంగా వారి సూచనలకు తగ్గట్టుగా భూ సేకరణ చేసి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అడుగులు వేస్తున్నాం అశ్వారావు పేట లో కొబ్బరి పరిశోధన కేంద్రం, కొత్తగూడెం లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి ప్రతిపాదన చేశాం.పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు 93 కోట్లతో చేస్తున్నాం.

గోదావరి నదిపై ప్రయాణాలు జరిగేలా వాటర్ వేస్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుంది.తెలంగాణ గ్రోత్ ఇంజిన్ గా నిలిచిన సిరులు తల్లి సింగరేణి విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నాం.

- వ్యవసాయ శాఖ:దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తనదైన ముద్ర వేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులు రైతు భరోసా రైతు భీమా రుణ మాఫీ పథకాలతో రైతు రాజ్యం గా మార్చాం.

- ఉద్యానశాఖ :ఆయిల్ ఫామ్ కోకో సాగులో యావత్ తెలంగాణ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హబ్ గా మారింది. జిల్లాలో 75 వేల 920 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉంది. డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం బీసీ మరియు ఇతర రైతులకు 90 శాతం సేద్య పరికరాల పై రాయితీ అందించడం జరుగుతుంది.

- మార్కెటింగ్ శాఖ :జిల్లాలోని ఆరు వ్యవసాయ మార్కెట్ ల పరిధిలో 34 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 19 గోదాములు నిర్మించాం. లక్ష్మీ దేవిపల్లి మార్కెట్ లో పత్తి మిరప కందులు జొన్నలు పెసర్లు కొనుగోళ్లు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలుగా మారింది.

- సహకార శాఖ :జిల్లాలో 21 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. 9 వేల 181 మెట్రిక్ టన్నుల ఎరువులు 3168 కిలోల విత్తనాలు పంపిణీ చేశాం.

- పౌర సరఫరాల శాఖ:జిల్లాలో 2 లక్షల 76 వేల 57 ఆహార భద్రత కార్డులు 21 వేల 129 అంత్యోదయ కార్డులు ద్వారా 9 లక్షల మూడు వేల 766 మంది లబ్ధి పొందుతున్నారు. జిల్లాలో ధాన్యం 157 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకు వంట గ్యాస్ ఒక లక్ష 54 వేల 633 మంది లబ్ధి దారులకు 6 లక్షల 31 వేల 875 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం.

- విద్యుత్ శాఖ :పేదలకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకంలో ఒక లక్షా 57 వేల 721 మంది వినియోగదారులు ప్రయోజనం పొందుతున్నారు. ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు కొత్త సబ్ స్టేషన్ లు 33 కేవీ లైన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- భూ భారతి చట్టం :భూ రికార్డులు పారదర్శకంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా భూ భారతి చట్టం అమలు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు ద్వారా 78 వేల 278 దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాం.

- జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ :ఉపాధి హామీ పథకం లో 134 కోట్ల 19 లక్షల పని దినాలు కల్పన లక్ష్యంగా ఇప్పటి వరకు 23 లక్షల 25 వేల పని దినాలకు 63 కోట్ల 17 లక్షలు వేజెస్ కింద చెల్లించడం జరిగింది.

- మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణం :జిల్లాలో ఇప్పటి వరకు మహిళలు 3 కోట్ల 52 లక్షల ఉచిత ప్రయాణాలు చేశారు. 146 కోట్ల రూపాయలు మహిళల ప్రయాణాలకు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించింది.

- ఇందిరమ్మ ఇళ్లు :పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 20 వేల 282 ఇళ్లు లబ్ధి దారులకు అందజేయబడ్డాయి.

- పరిశ్రమల శాఖ :టీజీ ఐపాస్ ద్వారా 23 పరిశ్రమలకు అనుబంధ శాఖల ద్వారా 68 అనుమతులు మంజూరు చేశాం. టీ ఐడియా రాయితీ పథకంలో 38 యూనిట్లకు కోటి 47 లక్షలు సబ్సిడీ మంజూరు చేశాం.

- ఆసరా పింఛన్లు :జిల్లాలో ఒక లక్షా 15 వేల 204 మందికి ప్రతి నెలా 25 కోట్ల 97 లక్షల రూపాయలు పింఛను చెల్లిస్తున్నాం.

- స్త్రీ నిధి :మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం స్త్రీ నిధి రుణాలు జిల్లాలో 180 మహిళా స్వయం సంఘాలకు 25 కోట్ల 22 లక్షలు మంజూరు చేశాం. మహిళలకు సూక్ష్మ రుణ వ్యాపారాల కింద 448 యూనిట్లకు గాను 9 కోట్ల 43 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

- ఎస్సీ అభివృధి శాఖ :జిల్లాలో ఒక వెయ్యి 715 మంది విద్యార్థులకు 3 కోట్ల 20 లక్షల 91 వేలు ఫీజు రీ ఇంబర్స్మెంట్ చేశాం.

- వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ :ఈ శాఖలో 12 బాలురు ఐదు బాలికల వసతి గృహాలు ఉన్నాయి. ఒక వెయ్యి 206 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం. 901 మంది విద్యార్థులకు 45 లక్షల 9 వేల 550 రూపాయలు ఉపకార వేతనాలు మంజూరు చేశాం. 672 మంది విద్యార్థులకు కోటి 14 లక్షలు రీ ఇంబర్స్మెంట్ చేశాం.

- గిరిజన సంక్షేమ శాఖ :306 గిరిజన ఆశ్రమ వసతి గృహాల్లో 23 వేల మంది విద్యార్థులు ఉన్నారు. 3 కోట్ల 33 లక్షలు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు కోసం ఖర్చు చేయడం జరిగింది. జిల్లాలో 199 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయగా 39 కోట్ల 80 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది.

- విద్యా శాఖ :జిల్లాలో 1673 పాఠశాలల్లో లక్షా 44 వేల 796 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.1316 పాఠశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు పంపిణీ చేశాం.

- వైద్య ఆరోగ్య శాఖ :జిల్లాలో ఆరోగ్య శ్రీ పథకంలో 7 కోట్ల 97 లక్షల రూపాయలు విలువైన వైద్య సేవలు 3 వేల 241 మంది సద్వినియోగం చేసుకున్నారు.

- రోడ్లు, భవనాలు శాఖ :జిల్లాలో 1617 కిలోమీటర్ల రహదారులు ఉన్నాయి. 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయి.

- మహిళా శిశు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ :జిల్లాలో 11 ప్రాజెక్ట్‌ల పరిధిలో 2 వేల 61 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి పౌష్టికాహార పథకంలో 30 వేల మంది చిన్నారులకు బాలామృతం నెలలో 16 రోజులు గుడ్లు అందిస్తున్నాం.

- మైనార్టీ సంక్షేమ శాఖ :జిల్లాలో 6 గురుకుల పాఠశాలల్లో 5 వేల 237 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన చేస్తున్నాం. 1255 మంది విద్యార్థులకు కోటి 27 లక్షలు 76 వేలు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు చేశాం. షాది ముబారక్ పథకంలో. 63 మందికి 64 లక్షలు మంజూరు చేశాం.మన జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గౌరవ పార్లమెంట్ శాసనమండలి శాసన సభ్యులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు జిల్లా ప్రజలకు అధికార యంత్రాంగానికి పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

మున్నేరు నదిలో వినాయక నిమజ్జనం పాయింట్ లను పరిశీలించిన అదనపు కలెక్టర్ జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మున్నేరు నదిలో వినాయక నిమజ్జనం పాయింట్ లుగా ఏర్పాటు చేయుటకు పెద్దతండ, ప్రకాష్ నగర్ వద్ద ప్రాంతాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, గణేష్ నిమజ్జన పాయింట్ల



వద్ద అవసరమైన మేరకు భారీ క్రేన్లు, లైటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్లు చేయాలని అన్నారు.గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గజ ఈతగాళ్లు, మెడికల్ క్యాంపులు, ఫైర్ సర్వీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైళ్ల పునరుద్ధరణకు రైల్వే అధికారులతో చర్చిస్తా

## ఎంపీ హామీ

కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త

కారేపల్లి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో భద్రాచలం రోడ్డు వరకు నడిచే రైళ్ల పునరుద్ధరణకు రైల్వే అధికారులతో మాట్లాడి రైళ్లనుపునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి ఎంపి రఘురాంరెడ్డి శుక్రవారం కారేపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లలో కొన్ని రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఎంపీ కి వినతి పత్రం ఇచ్చారు. కరోనా కంటే ముందు డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు వరకు కారేపల్లి జంక్షన్ మీదుగా రోజు ఎనిమిది రైళ్లు నడిచేవని, కరోనా సమయంలో ఈ రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ కరోనా తర్వాత కొన్ని రైళ్లను మాత్రమే పునరుద్ధరించి మిగతా రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సురేందర్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ రైల్వే లైన్ లో నడిచే ప్రతి రైలు కూడా అన్ని స్టేషన్లలో ఆగేవని, కానీ ప్రస్తుతం నడిచే రైళ్ళు కారేపల్లి తప్ప మిగతా స్టేషన్లలో ఆగడం లేదని తద్వారా ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపికి వివరించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సందర్శించాలని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కోరగా స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే కారేపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించి స్టేషన్‌లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## వైభవంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు....



తిరుమలాయపాలెం, ఆగస్టు 15 (ప్రభాత వార్త)

78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తిరుమలాయపాలెం మండలంలో శుక్రవారం అంగరంగ వైభవం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లూథర్ విల్సన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్రం కోసం అమరవీరులు చేసిన త్యాగ ఫలాలను గురించి వివరించారు. అదేవిధంగా ఎస్సై కూచిపూడి జగదీశ్, ఏవో నారెడ్డి సీతారాం రెడ్డి, ఎపిఎం సంపత్ కుమార్, కేజీబివిలో ప్రత్యేక అధికారి రమా కుమారి, ఆసుపత్రుల్లో డాక్టర్లు వసుంధర, అవినాశ్, కృపా ఉష్మశ్రీ, హాస్టళ్లలో వార్డెన్లు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులతో పాటుగా పలు కార్యాలయాల్లో సంబంధిత బాధ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. మహనీయుల త్యాగ పోరాట ఫలితమే భారతదేశ స్వాతంత్ర్యమని, మహనీయుల స్ఫూర్తిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ సుధీర్, ఏపీఓ నరసింహారావు, సీసీలు బండ్ల నాగేశ్వరావు, రవి, భీష్మ, అనిత, గ్రామదీపికలు తదితరులు పాల్గొన్నారు.

## పలు సెంటర్లలో త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ

కామేపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త:

79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కామేపల్లి మండలం లో శుక్రవారం ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన వేడుకలలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూఎందరో మహానుభావులు తమ ధన, మాన ప్రాణాలను లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటం లో అమరవీరుల య్యారని, వారందరి త్యాగ ఫలితంగా ఈ రోజు స్వేచ్ఛ అనుభవిస్తున్నామని తెలిపారు. 200సంవత్సరాలు మన దేశం ను పరిపాలించిన బ్రిటిష్ వారు మన దేశ సంపద ను దోచుకొని, లూటీ చేసి ఏమీ లేకుండా చేసినప్పటికీ, మన దేశాన్ని ముక్కలు చేసినప్పటికీ కేవలం కొద్ది కాలంలోనే మన దేశ నాయకులు, మేధావులు ఈరోజు దేశాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎంతో గొప్ప ముందడుగు వేశారు. పరిపా లించిన దేశాన్ని అభివృద్ధిలో అధిగమించడం జరిగింది. కానీ దురదృష్టం ఏమంటే మన దేశంలో ఇంకా దారిద్రం పేదరికం నిర్మూలన కాలేదు. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు లాంటివారు కోరుకున్నట్టు సమ సమాజ స్థాపన జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, పాటిబండ్ల ప్రసాద్, మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు, వల్ల మల్లయ్య, రాయల నాగ శంకర్, వందుల రామ్మూర్తి, మోదుగు ఆనందరావు, పాటిబండ్ల రమేష్, గుండ్ల ఏసోబు, ఆర్.ఎం.పి సాంబశివరావు, శీలం పుల్లయ్య, నాగండ్ల జగ్గయ్య, గుగులోత్ రవి, పలిమల రాజేష్, గుండ్ల కృష్ణ బత్తుల వీరభద్రం, నిరుడు ఏడుకొండలు, హై స్కూలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతులు అందజేత

కామేపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త:

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనం గా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. శైల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గత ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులు జే. రమ్యశ్రీ, ఎస్ డి పర్వీన్ లకు తాళ్లగూడెం గ్రామానికి చెందిన వై. నాగరాజు వారి తండ్రి ఎర్రగడ్డ బాబు జ్ఞాపకార్థం రమ్యశ్రీ కి రూ.10,000, పర్వీన్ కు రూ.6000 వారి అమ్మ చేతుల మీదుగా నగదు రూపంలో అందజేశారు. అదేవిధంగా విద్యార్థులను మరింతగా ప్రోత్సహించడానికి గాను పాఠశాల హెచ్ఎం ఏ. శైలరూ. 3000, బయాలజీ ఉపాధ్యాయుడు శేషర్యూ. 2000, గణిత ఉపాధ్యా యురాలు విజయశ్రీ రూ. 2000, బ్యాంకు జోనల్ ఆఫీసర్ బానోత్ మోతిలాల్ రూ. 1016, రమణ, లాకావత్ బాలాజీ నగదును అందజేశా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దాతలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నా రు.

## మురిసిన మువ్వన్నెల జెండా...



కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 79సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలవ్యాప్తంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈవో, సెర్ప్, ఉపాధిహామీ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయజెండా ఎగురవేశారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాంచంద్రరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యపోరాటంలో ఎందరో త్యాగాలు చేయడంమూలాన మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. ఆగ్రేయుల పాలనలో అణగారిపోయిన ప్రజలంతా స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశవ్యాప్తంగా జరుపుకునే పండుగ స్వాతంత్ర్యదినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమాలలో మండలం కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావికాస్ పాఠశాలలో ఘనంగా వేడుకలు...



కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :

79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలకేంద్రంలోని విద్యావికాస్ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం వేడుకలలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రాణత్యాగం చేసిన మహానుభావుల గురించి విద్యార్థులకు వివరించారు. త్యాగధనుల పోరాట ఫలితమే నేటి మన ఈ స్వేచ్ఛకు కారణం అన్నారు. అలాంటి మహానుభావులను చిరకాలం స్మరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు జాతీయనాయకుల వేషధారణలో హాజరైన చిన్నారులు అలరించారు. వారు కార్యక్రమ ఆద్యాంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిణిగా ఏవో వాణి..



కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణిగా విధుల నిర్వర్తిస్తున్న రామడుగు వాణి ఉత్తమ అధికారిణిగా ఎంపికై ప్రశంసాపత్రం అందుకున్నారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నుంచి ఈ సేవా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి వాణి మాట్లాడుతూ ఉత్తమ ప్రశంసా పత్రం మరింత బాధ్యతను పెంచిందన్నారు. మండలవ్యాప్తంగా రైతులందరిని సమన్వయం చేసుకుంటూ, అవకాశం ఉన్నంతమేరకు రైతుసేవలోనే కొనసాగుతున్నందున ప్రభుత్వం గుర్తించి ఈ గౌరవాన్ని అందించిందన్నారు. ఈ గౌరవం మరింత బాధ్యతను, ఇంకా విధినిర్వహణలో చేయాల్సిన సేవా తత్పరతను పెంచిందని అన్నారు. మండలరైతులకు రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తానని ఏవో తెలిపారు.

## కామేపల్లి ఏవో తారా దేవి కి ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రం



కామేపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త:

కామేపల్లి మండల వ్యవసాయ అధికారిణి బి. తారాదేవి ఉత్తమ అవార్డును అందుకున్నారు. 79వ, స్వాతం త్ర్య దినోత్స వం సందర్భంగా ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. బాధ్యతాయుతంగా, సమర్థ వంతంగా విధులు నిర్వహిస్తూ ఏవో వృత్తికే వన్నె తెచ్చారు. రైతులు, వ్యవసాయ కూలీల తో కలిసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ పనులు నిర్వహిస్తూ మెలకువలను చెప్తుతూ వ్యవసాయ రంగ అభివృద్ధికి పాటుపడుతు న్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లాస్థాయిలో బెస్ట్ ఏవో గా తారా దేవి అవార్డు అందుకున్నందుకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికా రులు అభినందించి ఆమె సేవలను ప్రశంసించారు. తారా దేవికి అవార్డు రావడం పట్ల మండల పరిధిలోని రైతులు, మండల ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తమ కృషికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా ఏవో తారా దేవి పేర్కొన్నారు. మరింత బాధ్యతగా పనిచేసి రైతులకు సేవలందించి వ్యవసాయ రంగా అభివృద్ధికి పాటుపడి మండలాన్ని జిల్లాలోనే అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తారా దేవి వెల్లడించారు. గత రెండేళ్ల క్రితం ఏవో తారా దేవి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో మాజీ ఉపరాష్ట్రపతి యం. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం అవార్డును, జిల్లాస్థాయిలో పిఎంఆర్ అవార్డును కూడాఅందుకోవడం జరిగింది.

## వినియోగదారుల నమ్మకమే వ్యాపారాన్ని నిలబెడుతుంది

కారేపల్లి: ఆగస్టు 15 (ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి డైరీఫార్మ్ ను జ్యోతి చికెన్ సెంటర్ నిర్వాహకులు పచ్చిపాల రాములు, గురులక్ష్మి దంపతులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నూతన డైరీ ఫార్మ్ ప్రారంభోత్స వ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు పచ్చిపాల వెంకట్, యుగంధర్ లను అభినందించడానికి స్నేహితులు, ఆత్మీయులు పెద్దసంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకమే వ్యాపారాన్ని నిలబెడుతుందని, వారికి నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పశువుల ఆరోగ్యం, సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కొత్తూరి శ్రీనివాస్, బాదావత్ రామునాయక్, బోడ అశోక్, ధారావత్ కళ్యాణ్, గుగులోతు శివ, తేజావత్ రమేష్ పాల్గొన్నారు.

## కన్నీటితో గురువమ్మ అంత్యక్రియలు

కామేపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త :



మండలం తాళ్లగూడెం సిపిఐ సీనియర్ నాయకురాలు, మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి పుచ్చకాయల గురువమ్మ (63) అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. గురువమ్మ భౌతిక కాయం పై వివిధ రాజకీయ పక్షాల నాయకులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గురువమ్మను కడసా రిగా చూసేందుకు ప్రజలు భారీగా వచ్చి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. తాళ్లగూడెం గ్రామం జనసంద్రంలా మారింది. గురువమ్మ అంత్యక్రియల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరా వు, జిల్లా, మండల నాయకులు ఏపూరి లతా దేవి, పుచ్చకాయ ల వెంకటకృష్ణ, ఖమ్మం డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎమ్మెల్సీ తాత మధు, కామేపల్లి, కొండాయిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంత రావు, జిల్లా, మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిపిఐ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.